
సాక్షి 24|7
కామారెడ్డి
శుక్రవారం
5-1-2018




వీఆర్‌ఏ సాయిలు మృతదేహం


రోదిస్తున్న మృతుడి బంధువులు

కలకలం రేపిన వీఆర్‌ఏ మృతి

కారేగాం గ్రామంలో వీఆర్‌ఏ మృతి కలకలం సృష్టించింది. బుధవారం రాత్రి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నాడని ట్రాక్టర్‌తో గుద్ది చంపారని గ్రామస్తులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను చితకబాదారు.

పిట్లం(జుక్కల్)

- వివరాలు మెయిన్‌లో..

- మితిమీరిన ఇసుక మాఫియా ఆగడాలు
- నిబంధనలకు విరుద్ధంగా దందా
- ఇసుక కోసమే ట్రాక్టర్ల కొనుగోలు
- ప్రభుత్వ పనుల పేరుతో తవ్వకాలు
- రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున రవాణా

అడ్డొస్తే అంతు చూస్తారు!

ఇసుక మాఫియా బరి తెగిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలించుకుపోతోంది. జిల్లాలోని మంజీర నది మొదలుకొని వాగులు, వంకల నుంచి పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటోంది. అడ్డువచ్చిన వారిపై దాడులకూ తెగబడుతోంది. దందాకు అడ్డుతగిలితే అంతు చూడడానికి కూడా వెనుకాడడం లేదు.

సాక్షి, కామారెడ్డి/బాన్సువాడ

- వివరాలు 2లో


రైతన్నపై రౌడీ ముద్ర!

సాక్షి ఎఫెక్ట్..

రౌడీముద్ర తొలగింది!

కృష్ణాజీవాడి రైతులకు విముక్తి
19 మందిపై రౌడీషీట్ ఎత్తివేత

కృష్ణాజీవాడి రైతులపై ఎట్టకేలకు రౌడీ ముద్ర తొలగింది. 2014లో వారిపై నమోదు చేసిన రౌడీషీట్‌ను ఎత్తివేస్తున్నట్లు ఎస్పీ శ్వేత తెలిపారు. నవంబర్ 9న 'సాక్షి' మెయిన్ పేజీలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఎస్పీ.. విచారణ జరిపించి ఈ నిర్ణయం తీసుకున్నారు. బాధితులైన 19 మంది రైతులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాక్షి, కామారెడ్డి

వివరాలు మెయిన్‌లో..

'నెలనెలా చిట్టీ కట్టండి.. మూడేళ్లపాటు డబ్బులు చెల్లిస్తే చాలు, ఐదేళ్ల తర్వాత రెట్టింపు డబ్బులు ఇస్తాం' అంటూ వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు చేసిన ప్రచారం మాయలో అమాయకులు పడిపోయారు. మూడేళ్లపాటు క్రమం తప్పకుండా చిట్టీలు కట్టారు. గడువు ముగిసినా సంస్థ డబ్బులు చెల్లించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న ఖాతాదారులు





కామారెడ్డిలోని వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ కార్యాలయం

మరో మోసం!

- కామారెడ్డిలో వెలుగులోకి..
- 'వెల్ఫేర్' మాటున దందా
- చిట్టీల పేరుతో వసూళ్లు
- 400 మంది నుంచి రూ. 2 కోట్లపైనే..
- గడువు ముగిసినా డబ్బులు చెల్లించని సంస్థ ప్రతినిధులు
- ఆందోళనలో ఖాతాదారులు

కామారెడ్డి క్రైం:

కామారెడ్డిలోని విద్యానగర్ కాలనీలో వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొన్నేళ్ల క్రితం చిట్టీల దందా మొదలు పెట్టింది. ఏజెంట్లను నియమించుకుని వారి ద్వారా ఖాతాదారులను చేర్పించుకుంది. ప్రతి నెల చిట్టీ కడితే ఐదేళ్ల తర్వాత రెట్టింపు మొత్తం ఇస్తామని పేర్కొనడంతో చాలా మంది నమ్మారు. సుమారు 400 మంది ఆ సంస్థలో ఖాతాదారులుగా చేరారు. మూడేళ్ల పాటు క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించారు. సుమారు పది నెలల క్రితం కొన్ని చిట్టీలు ముగిసాయి. అయితే గడువు తీరినా ఖాతాదారులకు డబ్బులు చెల్లించలేదు. దీంతో డబ్బులు కట్టినవారు ఆందోళన చెందుతున్నారు. కంపెనీ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా డబ్బులు చెల్లించడం లేదు. గురువారం పలువురు

- మిగతా 2లో..

మరో మోసం!

▶మొదటిపేజీ తరువాయి

ఖాతాదారులు సంస్థ కార్యాలయం వద్దకు రాగా.. మా వద్ద డబ్బులు లేవని, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని సంస్థ ప్రతినిధులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కార్యాలయం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు.

రూ. 2 కోట్లకుపైనే..

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 50 మంది వరకు ఏజెంట్లను నియమించుకుంది. ఏజెంట్లు గ్రామాల్లో తిరుగుతూ 400 మంది ఖాతాదారులను చేర్పించారు. వివిధ స్కీంల పేరుతో ఒక్కొక్కరి వద్దనుంచి నెలకు రూ. 300 నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేశారు. మూడేళ్లపాటు డబ్బులు చెల్లిస్తే సరిపోతుందని, ఐదేళ్లు గడిచాక రెండింతలు సొమ్ము ఇస్తామని నమ్మించారు. ఇలా ఐదేళ్లలో రూ. 2 కోట్లకుపైగా వసూలు చేసి, వివిధ వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టారు. వివిధ స్కీంల కాల పరిమితి ముగిసింది. కొన్ని చిట్టీలు పది నెలల క్రితం, మరికొన్ని ఎనిమిది నెలలు, ఇంకొన్ని ఆరు నెలల క్రితం ముగిశాయి. కాలపరిమితి ముగిసినవారు డబ్బుల కోసం కార్యాలయానికి వెళ్తే.. 'గర్గుల్ శివారులో ఓ వెంచర్ కొనుగోలు చేశాం. కంపెనీ ఆస్తులు అమ్ముడయ్యాక తిరిగి ఇస్తాం' అన్న సమాధానం వస్తోంది. డబ్బులు డిమాండ్ చేస్తే దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరిస్తున్నారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లు, పిల్లల చదువుల కోసం డబ్బులు దాచుకున్నామని, తిరిగి ఇప్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

ఐదు నెలలుగా తిరుగుతున్నా..



మూడేళ్లపాటు నెలకు కొంత కూడబెట్టిన. రూ. 60 వేలు జమైనై. గడువు తీరినంక రెండింతలు ఇస్తమన్నరు. ఐదునెలల కిందే చిట్టీ అయిపోయింది. అప్పటినుంచి రోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న.. బిడ్డ డెలివరీకి ఉంది, పైసలు ఇమ్మన్నా ఇయ్యలే.. అధికారులు స్పందించి, పైసలు ఇప్పియ్యాలె..

– కొత్తపల్లి చిన్నసాయిలు, టేక్రియాల్‌వాసి

పెళ్లికార్డు చూపించినా..



నెలకు రూ. 2,200 చొప్పున నాలుగేళ్లు కట్టిన.. కాలపరిమితి ముగిసి పది నెలలైతంది. మా చెల్లి పెళ్లి ఉందని పైసల కోసం సంస్థ కార్యాలయానికి వెళ్లి కార్డు చూపించిన.. దొంగకార్డులు చాలా చూశామంటూ అవహేళన చేశారు. డబ్బులు మాత్రం ఇవ్వలేదు. అప్పులు చేసి పెళ్లి చేయాల్సి వచ్చింది.

– సమీర్, హౌసింగ్‌బోర్డు, కామారెడ్డి

నగరంలో నెల్లూ'రోళ్లు'



నగరంలో నెల్లూ రు రోళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నెల్లూరుకు చెందిన వ్యాపారులు అక్కడి నుంచి తీసుకొచ్చిన చిన్నసైజు రోళ్లను తోపుడుబండ్లపై తిరుగుతూ విక్రయిస్తున్నారు. రోళ్లను నగర ప్రజలతో పాటు ఆయా పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే వారు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో రోలు ధర రూ.200 నుంచి రూ.300 వరకు ఉంది. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



రోదిస్తున్న మృతుడి కుమారుడు



నిందితుడిని కొడుతున్న గ్రామస్తులు, (ఇన్‌సెట్‌లో) నిందితుడు అంబయ్య,



సముదాయిస్తున్న పోలీసులు

అడ్డొస్తే అంతు చూస్తారు!

సాక్షి, కామారెడ్డి/బాన్సువాడ: రాత్రి అయ్యిందంటే చాలు వాగులకు ఇసుక ట్రాక్టర్లు, లారీలు పరుగులు పెడుతున్నాయి. నిత్యం వందలాది వాహనాల్లో ఇసుకను తరలించుకుపోతున్నాయి. కొంతకాలంగా పిట్లం మండలం కారేగాం శివారులోని కాకివాగు నుంచి పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే మంజీర నది నుంచి పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తున్నారు. బిచ్కుంద మండలంలోని ఖద్గాం, హస్గుల్, పుల్కల్, వాజిద్‌నగర్, మద్నూర్ మండలంలోని కుర్ల, సిర్పూర్, మదన్‌హిప్పర్గ, తడిహిప్పర్గ తదితర గ్రామాల గుండా మంజీర నది ప్రవహిస్తోంది. ఆయా ప్రాంతాలనుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. అలాగే బీబీపేట మండలంలో కూడవెల్లి వాగు, కామారెడ్డి, మాచారెడ్డి, రామారెడ్డి మండలాల మీదుగా ప్రవహించే పాల్వంచ వాగులో నుంచి కూడా పెద్ద ఎత్తున ఇసుకను తోడేస్తున్నారు. జిల్లాలోని వాగులతో పాటు, మంజీర నది నుంచి ట్రాక్టర్లలో ఇసుకను నింపుకుని వచ్చి లారీల్లో లోడ్ చేసుకుని ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు.

ప్రభుత్వ పనులకు అనుమతి పేరుతో....

జిల్లాలోని వివిధ రీచ్‌ల నుంచి ప్రభుత్వ పనుల కోసం ముఖ్యంగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పేరుతో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. నదులు, వాగుల్లో జేసీబీలతో టిప్పర్లు, లారీలలో ఇసుక నింపి, డబుల్ బెడ్ రూం నిర్మాణాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల కోసం ఇసుక తెచ్చి కుప్పలుగా పోసి, అక్కడి నుంచి తిరిగి లారీల్లో నింపి పట్టణాలకు రవాణా చేస్తున్నారు.

దెబ్బతింటున్న రోడ్లు..

ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోంది. జిల్లాలోని రోడ్లను అభివృద్ధి చేస్తోంది. అయితే అధికలోడుతో వెళ్తున్న ఇసుక లారీల మూలంగా రోడ్లన్నీ దెబ్బతింటున్నాయి. రోడ్లు దెబ్బతినడానికి ప్రధాన కారణం అధికలోడుతో వెళ్తున్న ఇసుకలారీలే. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

మేనేజ్ చేసేస్తున్నారు..

ఇసుక అక్రమ రవాణా సాగించే ముఠాలు రాజకీయ పార్టీల నేతల అండతో అధికారులను మేనేజ్ చేసుకుని తమ అక్రమ దందాను సాగిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. అయితే ఎవరైనా అధికారులు, సిబ్బంది అడ్డుతగిలితే నయానోభయానో లొంగదీసుకోవడం ద్వారా ఇసుక అక్రమ రవాణాను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అడ్డొచ్చిన వారిపై దాడులకు తెగబడడం, అవసరమైతే అంతుచూడడానికి కూడా వెనుకాడడం లేదు. ఇందుకు బుధవారం రాత్రి పిట్లం మండలంలో చోటు చేసుకున్న సంఘటనే ఉదాహరణ.. పిట్లం మండలం కారేగాం శివారులోని కాకివాగు నుంచి బుధవారం రాత్రి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గ్రామానికి చెందిన వీఆర్‌ఏ సాయిలు అడ్డుకోబోగా.. అతడిపైనుంచి ట్రాక్టర్‌ను తీసుకెళ్లారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సాయిలు మృతికి కారణమైన వారిని శిక్షించాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి ఇసుక మాఫియాకు కళ్లెం వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



బండారేంజల్ సమీపంలో మంజీర నది నుంచి ఇసుకను తరలిస్తున్న దృశ్యం

నిబంధనలకు పాతర..

ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను పక్కన పెడుతూ, అర్ధరాత్రి వేళ ఇసుకను తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. మంజీర తీర ప్రాంతాల్లో ఉన్న కొన్ని గ్రామాల్లో ఇసుక కోసమే కొనుగోలు చేసిన ట్రాక్టర్లలో రేయింబవళ్లు ఇసుకను తరలిస్తూ రూ. లక్షలు సంపాదిస్తున్నారు. వ్యవసాయ పనుల కోసమంటూ ఈ ట్రాక్టర్లను చూపుతున్నారు. పొలాల్లోనే పని చేయాల్సిన ట్రాక్టర్లు.. రోడ్డుపై ఇసుకతో వెళ్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇసుక మాఫియాకు కొందరు నాయకుల సహకారం ఉండడంతో భూగర్భ గనులు, రెవెన్యూ శాఖ అధికారులు చర్యలకు వెనకాడుతున్నారన్న ఆరోపణలున్నాయి.

పలు ప్రమాదాలు..

ఇసుక ట్రాక్టర్లతో పలు ప్రమాదాలూ జరిగాయి. రెండు నెలల క్రితం కొల్లూర్ శివారులో ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఒక వ్యక్తి మరణించాడు. తాజాగా పిట్లంలో ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు వీఆర్‌ఏ పైనుంచే ట్రాక్టర్ తోలి అతడి మరణానికి కారకులయ్యారన్న ఆరోపణలున్నాయి.

అధికారులకు తెలిసినా..

ఆరు నెలలుగా బాన్సువాడ డివిజన్‌లోని బీర్కూర్ మండలం దామరంచ, కిష్టాపూర్, బీర్కూర్, పిట్లం మండలం బండారేంజల్, మద్దెల్‌చెరువు, బిచ్కుంద మండలం పుల్కల్, హజ్గుల్, షెట్లూర్, గుండెనెమ్లి, కోటగిరి మండలంలోని హంగర్గ, పొతంగల్ తదితర గ్రామాల నుంచి రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక తరలివెళ్తోంది. అర్ధరాత్రి వేళ నదీ గర్భంలోకి వెళ్లి ఇసుకను తీసుకొని పట్టాభూముల్లో డంప్ చేస్తున్నారు. అలా డంప్ చేసిన ఇసుకను ఉదయం వేళ లారీల్లో నింపుతున్నారు. అనంతరం నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, బాన్సువాడలతో పాటు హైదరాబాద్‌కు సైతం రవాణా చేస్తున్నారు. ఈ వ్యవహారం గురించి రెవెన్యూ అధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

కొత్త పాలసీకి పాతర

ప్రభుత్వం రెండేళ్ల క్రితం కొత్త ఇసుక పాలసీని ప్రవేశపెట్టి క్వారీ పాయింట్లకు అనుమతినిచ్చింది. జిల్లాలో బీర్కూర్, హజ్గుల్, పొతంగల్, సిద్ధాపూర్, బండారేంజల్ ఇసుక క్వారీలనుంచి ఇసుక తరలింపునకు అనుమతిచ్చారు. ఆన్‌లైన్ బుకింగ్ పాలసీ ప్రకారం మీసేవ కేంద్రంలో క్యూబిక్ మీటర్‌కు రూ. 600 చొప్పున చెల్లించి ఇసుకను పొందాల్సి ఉంటుంది. ఈ డబ్బులన్నీ ప్రభుత్వ ఖాతాలో జమ అవుతాయి. తెలంగాణ మైన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ క్వారీలను నిర్వహించింది. ఇది పద్ధతి ప్రకారమే జరిగినా.. ఈ విధానానికి ఏడాదిగా బ్రేక్ పడింది. మంజీర తీర ప్రాంతాల్లో ప్రస్తుతం ఒక్క క్వారీ కూడా లేదు. కేవలం ఆర్డీవో, తహసీల్దార్ల అనుమతులతో ఇసుక తరలింపునకు అనుమతిస్తున్నారు. వీరిచ్చే అనుమతులను ఇసుక మాఫియా వినియోగించుకొని, ఒక రశీదుపై మూడునాలుగు ట్రిప్పులు తరలిస్తున్నారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

బాధ్యతలు చేపట్టిన సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి

బోధన్‌టౌన్(బోధన్): పేదలకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సబ్‌కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం ఆయన బోధన్ సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అధికాఉరులు సమన్వయం తో పని చేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయస్థితిగతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజల సహకారం మరువలేనిది

బోధన్ డివిజన్ ప్రజల సహకారం మరువ లేనిదని బదిలీ వెళ్తున్న సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం నూతన సబ్ కలెక్టర్ అనురాగ్‌జయంతికి బాధ్యతలు అప్పగించిన తరువాత ఉద్యోగులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఉద్యోగులు సిక్తాపట్నాయక్‌కు జ్ఞాపికలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సిక్తాపట్నాయక్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి

బీటెక్ విద్యార్థి దుర్మరణం

- ప్రాణం మీదకు తెచ్చిన ఫుట్‌బోర్డు ప్రయాణం
- బస్సెక్కిన కొద్దిసేపటికే కిందపడిన వైనం
- వెనుక చక్రాలు మీద నుంచి వెళ్లడంతో మృత్యువాత
- ఆర్టీసీ నిర్లక్ష్యమేనంటూ విద్యార్థుల రాస్తారోకో

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్):

ఫుట్‌బోర్డు ప్రయాణం బీటెక్ విద్యార్థి ప్రాణాలను బలిగొంది. వివరా లు.. నగరంలోని ఆదర్శనగర్‌కు చెంది న తోకల దేవిదాస్, మమతలకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు మదన్‌కుమార్ (22) ఉన్నారు. ఆర్మూర్‌లోని క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న మదన్.. ఎప్పటిలాగే గురువారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు రెడీ కాగా, దేవిదాస్ అతడ్ని కంఠేశ్వర్ బస్టాప్ వద్ద దింపి వెళ్లాడు. ఆర్మూర్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు నిజామాబాద్ నుంచి మెట్‌పల్లికి వెళ్తుండగా, మదన్ అందులో ఎక్కాడు. ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో అతడు ఫుట్‌బోర్డుపై నిలబడ్డాడు. బస్సు కొద్ది దూరం వెళ్లిందో లేదో.. ఫుట్‌బోర్డు పైనున్న మదన్ కాలుజారి కిందపడి పోయాడు. గమనించిన తోటి విద్యార్థులు, ప్రయాణికులు గమనించి కేకలు వేసే లోపే.. బస్సు వెనుక చక్రాలు అతని తలపై నుంచి దూసుకెళ్లాయి. దీంతో అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. క్షణాల్లో జరిగిన ఈ హఠాత్ పరిణామంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులను సముదాయిస్తున్న పోలీసు అధికారి

బోరుమన్న తల్లిదండ్రులు

కొడుకును దింపి వెళ్లిన కొద్ది సేపటికే అతడు మృతి చెందాడని తెలియడంతో తండ్రి దిగ్భ్రాంతికి గురయ్యాడు. మదన్‌ను దిగబెట్టిన స్థలానికి హుటాహుటిన వచ్చి చూడగా విగతజీవిగా మారిన కొడుకును చూసి బోరుమన్నాడు. ఏకైక కొడుకు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు ఎంతో హుషారుగా కళాశాలకు వెళ్లిన మదన్ శవమై తిరిగి రావడం కాలనీవాసులను కలచి వేసింది.

విద్యార్థుల రాస్తారోకో..

మదన్ మృతి విషయం తెలిసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కళాశాలల సమయంలో సరిపడా బస్సులు నడపకుండా ఆర్టీసీ అధికారులు విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్నారంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకోకు దిగారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే మదన్ మృతి చెందాడని, అతని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏసీపీ సుదర్శన్, మూడో టౌన్ ఎస్సై కృష్ణ విద్యార్థులకు సర్దిచెప్పారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ టీవీయూవీ జిల్లా అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో రాస్తారోకో చేశారు. నగర సీఐ సుభాష్ చంద్రబోస్, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో నాగేశ్వర్‌రావు, ఎస్సై గౌరేందర్ అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. ఆర్టీసీ నుంచి రావాల్సిన బెనిఫిట్లు వస్తాయని, ఇందుకు తాము సహకరిస్తామని సీఐ హామీ ఇవ్వటంతో రాస్తారోకో విరమించారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు డిపో–1 మేనేజర్ ఆనంద్‌కుమార్‌ను కలిసి మదన్ కుటుంబాన్ని ఆదుకోవాలని విన్నవించారు. బస్సులు తక్కువగా ఉండటంతో విద్యార్థులు ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, కళాశాలల సమయంలో బస్సుల ట్రిప్పులు పెంచాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ బస్సు సర్వీసులు పెంచుతామని హామీ ఇచ్చారు.

వివాహితను వేధించాడని మందలించినందుకు..

యువకుడి బలవన్మరణం

బిచ్కుంద(జుక్కల్): వివాహితను ఫోన్‌లో వేధించినందుకు మందలించడంతో మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బిచ్కుంద మండలంలోని వాజిద్‌నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పురుషోత్తం (19) జుక్కల్ మండలానికి చెందిన ఓ వివాహితను ఫోన్‌లో వేధిస్తున్నాడు. దీంతో ఆమె భర్త, మేనమామ గ్రామానికి వచ్చి స్థానిక పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టారు. అమ్మాయిని ఎందుకు వేధిస్తున్నావని యువకుడ్ని మందలించారు. దీంతో మనస్తాపం చెందిన పురుషోత్తం ఇంటికెళ్లి ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భర్త వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

కమ్మర్‌పల్లి(బాల్కొండ): భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కమ్మర్‌పల్లి ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మురళి కథనం ప్రకారం.. మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి భూమేశ్‌కు, సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన లావణ్య (28)తో ఐదేళ్ల కిత్రం వివాహమైంది. వీరికి కొడుకు, కూతురు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కాపురంలో కలహాలు మొదలయ్యాయి. భార్యపై అనుమానంతో ఆమెను పుట్టింటికి పంపించకపోవడంతో పాటు మానసికంగా, శారీరకంగా హింసించే వాడు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ఇద్దరి మధ్య గొడవ చొటు చేసుకుంది. భార్యను తిట్టడంతో పాటు చావమంటూ భూమేశ్ పొలానికి వెళ్లాడు. భర్త అన్న మాటలతో జీవితంపై విరక్తి చెందిన లావణ్య ఇంట్లో దూలానికి ఉరేసుకుంది. మృతురాలి తండ్రి గంటోజి ఆశన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ఆస్పత్రికి తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఫైనాన్స్ వ్యాపారి..

కామారెడ్డి క్రైం: ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఓ ఫైనాన్స్ వ్యాపారి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్ కథనం మేరకు.. జిల్లా కేంద్రంలోని పెద్దబజార్‌కు చెందిన బక్కయ్యల సతీష్‌కుమార్ (42) రాంమందిర్‌రోడ్‌లో ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పిల్లలకు లంచ్‌బాక్స్ ఇచ్చేందుకు వెళ్లిన అతడు తిరిగి రాలేదు. అయితే, పట్టణానికి సమీపంలోని క్యాసంపల్లి శివారులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గురువారం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే అతను ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమే అయినప్పటికీ ఆత్మహత్యకు అది కారణం కాకపోవచ్చని కుటుంబ సభ్యులు సందేహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

ట్రాఫిక్ సీఐపై ఏసీపీకి ఫిర్యాదు

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): బీజేపీ నాయకుడిని దూషించిన ట్రాఫిక్ సీఐపై ఆ పార్టీ నేతలు ఏసీపీ సుదర్శన్‌కి ఫిర్యాదు చేశారు. వివరాలు.. నిజామాబాద్ రూరల్ బీజేపీ పుల్‌టైం వర్కర్ వెంకటేశ్ గత నెల 30న పార్టీకి చెందిన ద్విచక్ర వాహనంపై నిజామాబాద్‌కు రాగా, దేవిటాకీస్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సీఐ నాగేశ్వర్‌రావు పట్టుకున్నారు. వాహనానికి సంబంధించి పత్రాలు చూపాలని అడుగగా, ఇది బీజేపీకి చెందిన వాహనమని వెంకటేశ్ బదులిచ్చాడు. ఎవరి వాహనమైనా పత్రాలు చూపాల్సిందేనంటూ సీఐ బూతులు తిడుతూ వాహన తాళం తీసుకున్నాడు. దీంతో వెంకటేశ్ పత్రాలు చూపి వాహనాన్ని తీసుకెళ్లాడు. అయితే, ఈ విషయం గురువారం బీజేపీ నాయకులకు తెలియడంతో వారు ఏసీపీని కలిసి ఫిర్యాదు చేశారు. వాహన పత్రాలు లేకుంటే చర్యలు తీసుకోవాలి గాని, పార్టీని, నాయకులను తిట్టడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు, బీజేవైఎం నగర అధ్యక్షుడు రోషన్‌బోరా, నాయకులు మచ్చల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువతి దారుణహత్య

- ఆనవాళ్లు తెలియకుండా కాల్చేసిన దుండగులు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

పిట్లం(జుక్కల్): ఓ యువతిని దారుణంగా హత్య చేసిన దుం డగులు.. ఆమె ఆనవాళ్లు తెలియకుండా ఉండేందుకు మృతదేహాన్ని కాల్చేశారు. పిట్లం పంచాయతీ పరిధిలోని ఆయి చెరువు సమీపంలో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. చెరువు సమీపంలో ఓ మృతదేహం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో వారు ఘటనా స్థలికి వచ్చి పరిశీలించగా యువతి మృతదేహం కనిపించింది. సుమారు 20–25 ఏళ్ల యువతిని వారం క్రితం హత్య చేసి, అనంతరం ఆనవాళ్లు తెలియకుండా మృతదేహాన్ని కాల్చివేసినట్లు భావిస్తున్నారు. మృతదేహం సరిగా కాలక పోవడంతో వరిగడ్డి వేసి తగులబెట్టినట్లు కనిపిస్తోంది. సమీపంలోనే యువతికి సంబంధించిన వంకాయ రంగు జాకెట్, గోల్డ్ కలర్ వాచ్, ముక్కుపుడక లభించాయి. వీఆర్వో శాబొద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): మండలంలోని పోసానిపేట గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సదాశినగర్ మండలం అమర్లబండకు చెందిన యువకుడు బల్వంత్ (28) దుర్మరణం చెందాడు. బల్వంత్ తన బైక్‌పై గురువారం రాత్రి సదాశివనగర్ నుంచి రామారెడ్డిలోని అత్తగారింటికి బయల్దేరాడు. అయితే, పోసానిపేట గ్రామ శివారులో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తీసిన గుంతలో పడి అక్కడిక్కడే మృతి చేందాడు. మృతుడికి భార్య రమ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మాయమాటలు చెప్పి బాలికపై అఘాయిత్యం

నందిపేట్ (ఆర్మూర్): బాలికకు మాయమాటలు చెప్పి వేరే గ్రామానికి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడో వ్యక్తి. పోలీసుల కథనం ప్రకారం.. నందిపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక పదో తరగతి పూర్తి చేసి, ఇంటి దగ్గరే బీడీలు చుడుతోంది. నందిపేటకు చెందిన ఈర్నల బాలు (30) రెండ్రోజుల క్రితం బాలిక ఇంటికి వెళ్లి ఆమెకు మాయమాటలు చెప్పి నవీపేటకు తీసుకెళ్లి బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మరుసటి రోజు నందిపేటకు వచ్చి, బాలిక గ్రామానికి వెళ్లే ఆటోలో ఆమెను ఎక్కించి వెళ్లిపోయాడు. బాలిక ఇంటికి చేరుకొని జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ లక్ష్మీనరసింహస్వామి, ఎస్సై సంతోష్‌కుమార్ ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు బాలుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి జరిగిన లారీ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై నాగరాజు తెలిపారు. ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బి.కిష్టయ్య(35) చెరుకును ఫ్యాక్టరీకి తీసుకొచ్చాడు. అయితే, చెరుకును అన్‌లోడ్ చేసి వస్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా డివైడర్‌ను ఢీకొట్టి పక్కనే ఉన్న కిష్టయ్య మీదకు దూసుకొచ్చింది. తీవ్రంగా గాయపడిన ఆయనను గాంధీ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉంది.

పేకాట రాయుళ్లు, మందుబాబులకు జైలుశిక్ష

భీమ్‌గల్: పేకాడుతూ పట్టుబడ్డ నిందితులకు, ఆరుబయట మద్యం తాగుతూ పట్టుబడిన నిందితులకు జైలు శిక్ష విధిస్తూ ఆర్మూర్ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భాస్కర్ గురువారం తీర్పు వెలువరించారని భీమ్‌గల్ ఎస్సై సుఖేంధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పురాణీపేట్‌కు చెందిన గంగమోళ్ల గంగాధర్, గంధం గంగాధర్, సిరికొండకు చెందిన వేములవాడ రాజేందర్ గతంలో పేకాడుతూ పట్టుబడ్డారు. ఈ కేసు విచారించిన న్యాయమూర్తి నిందితులకు పది రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే, ఆరుబయట తాగుతూ పట్టుబడి భీమ్‌గల్‌కు చెందిన ఎండీ కలీం ఖాన్, పురాణీపేట్‌కు చెందిన పోతుగంటి లక్ష్మణ్‌లకు రెండ్రోజుల జైలు శిక్ష విధించారు.

న్యూసెన్స్ చేసిన ఆరుగురికి..

సిరికొండ(నిజామాబాద్ రూరల్): తప్పతాగి న్యూసెన్స్ చేసిన కేసులో ఆరుగురికి జైలు శిక్ష పడిందని ఎస్సై బషీర్ అహ్మద్ తెలిపారు. సిరికొండలోని బొడ్డు మామిడి చెరువు వద్ద డిసెంబర్ 31న తప్పతాగి న్యూసెన్స్ చేసిన తిర్మల్, తిరుపతి, లింగం, రమేశ్, లింబాద్రి, సదానంద్‌లపై కేసు నమోదైంది. నిందితులను గురువారం ఆర్మూర్ కోర్టులో రిమాండ్ చేయగా, న్యాయమూర్తి ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.శ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

గుంటూరు వాతావరణం
నిజామాబాద్ వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
30.2	16.0°
30.0	14.9

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

కల్యాణ మండపాలు..

నిజామాబాద్

మున్నూరుకాపు (ప్రగతినగర్)	08462-234240
మున్నూరుకాపు (శివాజీనగర్)	94400 04241
మున్నూరుకాపు (దుబ్బ)	99482 56581
బస్వా గార్డెన్స్	98489 70666
బింగి గార్డెన్స్	98483 92910
గోనెరెడ్డి కల్యాణ మండపం	99590 53333
కమ్మ సంఘం	99638 73003
మహేశ్వరి భవన్	92480 45888
ఎంజీ కల్యాణ మండపం	98493 93872
మొటాటిరెడ్డి	92474 53547
పురుషోత్తం గుప్తా	98490 59327
నేషనల్ ఫంక్షన్ హాల్	98495 20369
అమృత గార్డెన్స్	99513 21919
సదానంద్ గార్డెన్స్	92476 98767
సోని ఫంక్షన్ హాల్	98853 56194
శ్రావ్య గార్డెన్స్	94408 06059
లక్ష్మి కల్యాణ మండపం	08462-238832
కిసాన్ మున్నూరుకాపు	95536 37774
వెంకటేశ్వర (గాయత్రినగర్)	98481 36519
సుగుణ గార్డెన్స్	98855 79042
ది ఇంపీరియల్ గార్డెన్స్	98491 05763
వైస్రాయ్ గార్డెన్స్	99481 19115
విజయలక్ష్మి గార్డెన్స్	86864 48282
వినాయక కల్యాణ మండపం	99481 22925
వ్యాస్‌భవన్	99482 76857
ఎస్‌వీఎల్ కల్యాణ వేదిక	94402 29849
పద్మావతి కల్యాణ వేదిక	94402 29849
ఏఎంఆర్ గార్డెన్స్	94405 33300
భారతి గార్డెన్స్	90596 16666
బృందావన్ గార్డెన్స్	90596 36666
సందీప్ గార్డెన్స్	97057 54228
బీఎల్‌ఎన్ గార్డెన్స్	92461 66116
టీటీడీ	08462-231168
ఇందూరు మున్నూరు	08462-246456

బోధన్

టీటీడీ, సంజీవ్ రెడ్డి	94405 12256
మహాలక్ష్మి మందిర్, నరేందర్	94404 38781
గోవిందు మణెమ్మ, శ్రీకాంత్	99123 31063
రవి ఫంక్షన్ హాల్, రవి	99487 96760
ఏఆర్ గార్డెన్, ఇంతియాజ్	80965 55111
అప్నా ఫంక్షన్ హాల్, సాజిద్	85208 10505
బాబా ఫంక్షన్ హాల్, బాబా	83861 05086
ఈవెంట్ ప్లాజా, మాలిక్	78425 87705
సాగర్ ఫంక్షన్ హాల్, నిజాం	94405 53886
జీనత్ ఫంక్షన్ హాల్, గఫార్	99486 27485
ఉర్దు ఘర్ హాల్, ఖుర్షిద్	94400 07910

డిచ్‌పల్లి

కేఎన్‌ఆర్ గార్డెన్స్	80997 89897
షాదీఖానా, ఘన్‌పూర్	98857 67245
ఎల్‌జీ గార్డెన్స్, డిచ్‌పల్లి	94403 31667

ఆర్మూర్

బాలాజీ ఏసీ ఫంక్షన్ హాల్	94908 38383
ఎమ్మార్ గార్డెన్, పెర్కిట్	99482 37080
నిమ్మల గార్డెన్, మామిడిపల్లి	99591 87788
క్లాసిక్ ఫంక్షన్ హాల్, పెర్కిట్	98489 36365
సిటీ గార్డెన్, పెర్కిట్	94401 39786

టెంట్‌హౌస్

నందిపేట

ఫ్రెండ్స్	99488 02082
భవాని	96406 92032
స్నేహ	99630 80026
నసీబ్	94412 03877
భారత్	99124 09369
ఫేమస్	94415 39550

డిచ్‌పల్లి

అంబికా	95737 37245
షాదాబ్	98857 67245
న్యూడీలక్స్	90108 35387
గౌస్	99637 27152
ఎంఎన్	98852 67337

నిజామాబాద్

ఈశ్వర్	93473 99360
వేదభారతి	99598 72152
నందసాయి	98483 16201
నితిన్	99519 82818
బాలాజీ	98491 04870
విజయ	99484 80696
నిజామాబాద్	98485 73810
ఫేమస్	98492 35928
డిలక్స్	98484 02754
ఎంజీ	98493 93872

బోధన్

శ్రీ వాల్మికి, దీపక్	98489 87428
వాల్మికి, గోపి	98489 86808
గోపి, అబ్బయ్య	99593 40892
నూతన్, సంజీవ్‌రెడ్డి	94405 12256
భరత్, గంగాధర్	9640 171434
శ్రీసాయి, నరేందర్	94404 38781
సాగర్, నిజామొద్దీన్	94405 53886
మహేశ్వరి, సాయిలు	98481 82603
సోని, డెకోరేటర్, సలీం	90007 87973
రవి, రవి	99487 96760
సుమన్, దేవ్‌కుమార్	94403 91357

నవీపేట

వంశీ	94417 21936
రాజా	99892 22148
నేషనల్	96525 77301

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....


గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
కామారెడ్డి : 95539 55625,
కామారెడ్డి అర్బన్ : 9397322008,
కామారెడ్డి క్రైం : 9494260200
కామారెడ్డి రూరల్ : 94402 16130,
భిక్కనూరు : 97053 46558,
దోమకొండ : 97053 46559,
మాచారెడ్డి : 97053 46555

సాక్షి కామారెడ్డి
శుక్రవారం | జనవరి | 5 | 2018





మాచారెడ్డి: మండలంలోని ఇసాయిపేటలో జనావాసాల మధ్య పాడుబడిన బావి ప్రమాదకరంగా మారింది. దీంతో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రమాదకరంగా బావిని పూడ్చివేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

అంధులను ప్రోత్సహిస్తాం

కలెక్టర్ సత్యనారాయణ



అంధులకు ఉపకరణాలు అందజేస్తున్న కలెక్టర్ సత్యనారాయణ



బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కామారెడ్డి క్రైం: అంధుల కోసం సులువుగా అర్థమయ్యేలా ప్రత్యేక లిపిని రూపొందించిన లూయిస్ బ్రెయిలీ అంధుల ఆరాధ్యదైవమని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ జనహిత భవన్‌లో లూయిస్ బ్రెయిలీ 209 వ జన్మదిన వేడుకలను దివ్యాంగులతో కలిసి మహిళ, దివ్యాంగుల, వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు తాము కోరుకున్న రంగాల్లో విజయం సాధించే శక్తి కలిగి ఉంటారన్నారు. పంచేంద్రియాలైన దృష్టి, వినికిడి, స్పర్శ, వాసన వాటితో తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల భవిత పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు పింఛన్లు, స్కాలర్‌షిప్‌లు, సబ్సిడీలు అందజేస్తుందన్నారు. దివ్యాంగులను వివాహం చేసుకున్నవారికి నగదు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పలు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ రాధమ్మ, ఆర్‌ఓ బంగారు నవనీత, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్‌గౌడ్, చిప్పదుర్గాప్రసాద్, శివాగౌడ్ పాల్గొన్నారు.

ఘన నివాళులు

కామారెడ్డిటౌన్: లూయి బ్రెయిలీ 209 జయంతిని గురువారం విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఆశ్రమంలో నిర్వహించారు. లూయి స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దుర్గాప్రసాద్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు. విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పుర్ర బాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధిగా రంగ్యానాయక్, ఉపాధ్యక్షుడిగా రాజమౌళి, నాగరాజుశర్మ, నర్సారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నర్సింలు, మల్లన్న, స్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా మంజులను ఎన్నుకున్నారు.

న్యూస్ బాక్స్

అన్ని స్కూళ్లలో అడ్మిషన్లు ఒకేసారి జరగాలి

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు జూన్ నెలల్లోనే ఉండాలని డీటీఎఫ్ డిమాండ్ చేసింది. డీటీఎఫ్ గురువారం ఒక ప్రకటన చేస్తూ వచ్చే ఏడాదికి సంబంధించి ఇప్పటి నుంచే ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ, ప్రీప్రైమరీ, ఎల్‌కేజీ, ఒకటవ తరగతి ప్రవేశాలు ప్రారంభించుకోవచ్చని అనుమతి ఇవ్వడంతో పిల్లలందరూ జూన్‌లోగా ప్రైవేట్ పాఠశాలల్లోనే చేరితే ప్రభుత్వ పాఠశాలలు ఖాళీ అవుతాయని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవులా, ఎస్‌సీ ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు చెరుకు తోట దగ్ధం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి(కె)లో బుధవారం రాత్రి జరిగిన విద్యుదాఘాతంతో గ్రామానికి చెందిన రావుల చిన్న లక్ష్మీనారాయణ చెరుకు తోట దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీనారాయణ చెరుకు తోటపై నుండి విద్యుత్ వైర్లు ఉండడంతో సుమారు రాత్రి 7 గంటల సమయంలో విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మిరుగులు కింద ఉన్న చెరుకు తోటపై పడటంతో సుమారు ఒక ఎకరం చెరుకు తోట పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.50వేలకు పైగా నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

వందశాతం ఓడీఎఫ్ లక్ష్యాన్ని చేరుకోవాలి



భిక్కనూరు: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో వందశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని ఈవోపిఆర్‌డి అనంత్‌రావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామజ్యోతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ సల్లమల్లేశం, ఈఓ కిషన్‌రావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

యోగాతో జ్ఞాపకశక్తి మెరుగు



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

రాజంపేట: యోగాతో మంచి ఆరోగ్యం లభిస్తుందని జిల్లా దత్తాశ్రయం నిర్వాహకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలు దత్తాశ్రమం ఆధ్వర్యంలో దత్తాశ్రేయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా యోగా శిక్షణ తరగతులు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, బాలికల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రాణి, శిక్షణ నిర్వాహకులు శివప్రసాద్, చక్రధర్, రాంచంద్రం, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

కళాశాల కోసం డిమాండ్

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. టీజీవీపీ నాయకులు గజేందర్, మహేందర్, గోపాల్, సురేష్‌లు గురువారం మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసన సభ్యుడు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కాలేజీ ప్రారంభం కోసం కృషి చే యాలని లేకుంటే టీజీవీపీ ఉద్యమం తీవ్రం చేస్తుందని వారు హెచ్చరించారు.

బీబీపేటలో రాస్తారోకో



బీబీపేట: మహారాష్ట్ర లోని బీమా కోరేగావ్ లో దళితులపై జరుగుతున్న ఘటనలకు నిరసనగా మండలంలోని బీబీపేటలో గురువారం అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రధార రహదారిపై గంటపాటు రాస్తారోకో చేశారు. మహారాష్ట్రలోని బీమా కోరేగావ్‌లో పీష్వా మహరాజ్‌కును ఓడించినందుకు విజయోత్సవం జరుపుకునేందుకు వెళ్లిన దళితులపై దాడులు చేయడం అన్యాయమన్నారు. ధర్నా చేస్తున్న వీరిని పోలీసులు అరెస్టు చేసి తిరిగి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, బీబీపేట అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రాజబాబు ఉన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలో వాహనాల తనిఖీలను పట్టణ పోలీసులు గురువారం ముమ్మరంగా చేపట్టారు. కొత్తబస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, రైల్వేస్టేషన్, సిరిసిల్లా రోడ్ ప్రాంతాల్లో బృందాలుగా ఏర్పడి వాహనాలను తనిఖీ చేశారు. ధృవపత్రాలు, లైసెన్సులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వారికి జరిమానాలు విధించారు. 80 మందికి గాను రూ.8వేల జరిమానా విధించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మరో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లుగా గుర్తించామన్నారు. వారిని కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

లోకల్ వాయిస్

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి చేర్చాలి



మాచారెడ్డి: ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ కులస్తులను బీసీ 'ఎ' గ్రూప్‌లో చేర్చాలి. అలాగే అనాధిగా మత్స్యకారులుగా చేపలు పడుతున్న ముదిరాజ్‌లను మత్స్యకారులుగా గుర్తించి మత్స్యకారుల సోసైటీలో సభ్యత్వం కల్పించాలి. ఎలాంటి కులవృత్తిలేని ముదిరాజ్ కులస్తులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి.

– పిట్ల కృష్ణమూర్తి, మాచారెడ్డి

నేడు జిల్లా కోర్టులో టీఏఎఫ్ సమావేశం

నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): జిల్లా కోర్టులో నేడు (శుక్రవారం) తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్స్ ఫెడరేషన్ (టీఏఎఫ్) సమావేశం జరుగనుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం బార్ చాంబర్‌లో సమావేశానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించనున్న టీఏఎఫ్ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అడ్వొకేట్ ఫెడరేషన్ అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డితో పాటు పాత 10 జిల్లాల ఫెడరేషన్ అధ్యక్షులు కూడా హాజరవుతారన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలపై రేపు చర్చాగోష్టి

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ తీరుపై జిల్లా కేంద్రంలోని కపిల హోటల్‌లో శనివారం చర్చాగోష్టి నిర్వహించనున్నట్లు తెలంగాణ భాషా సాహితీ వేదిక ప్రతినిధులు లక్ష్మణ్, దండి వెంకట్, సిర్ప లింగం, సంజీవ్, శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. గత నెలలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో తెలంగాణ రచయితలు, సాహితీ వేత్తలు, కళాకారులు, ప్రజా కవులకు సముచిత స్థానం లభించిందా? తెలంగాణ భాష సాహిత్యానికి ఈ సభల్లో గౌరవం లభించిందా.. అన్న అంశాలపై ఈ సందర్భంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డా.అందెశ్రీ, జయదేవ్ తిరుమల్‌రావు, జూకంటి జగన్నాథం, విమలక్క, ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి హాజరవుతారన్నారు.

కసి ఉంటేనే రాణించగలం

- హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్
- ముగిసిన వెంకటస్వామి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ
- విజేత మేడ్చల్, రన్నరప్‌గా నిజామాబాద్

నిజామాబాద్ స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్): కసి, పట్టుదల, శ్రమ ఉంటేనే క్రీడల్లో రాణించగలరని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.వివేక్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో వారం రోజులుగా జరుగుతున్న వెంకటస్వామి స్మారక క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. టోర్నీ విజేతగా మేడ్చల్ జట్టు నిలవగా, నిజామాబాద్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు బహుమతులు అందజేసిన అనంతరం వివేక్ మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో ఆడితేనే విజయాలు సొంతమవుతాయన్నారు. ప్రస్తుతం క్రికెట్‌కు ఉన్న ఆదరణ మరే క్రీడకు లేదని, క్రికెట్‌లో రాణించాలంటే కసి, పట్టుదల, శ్రమ అవసరమని చెప్పారు. పోటీ ఎంత ఎక్కువగా ఉన్నా క్రీడాకారుల క్రమశిక్షణే వారిని ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుందన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా మాట్లాడుతూ.. ఇష్టంతో ఆడితే ఏదైనా సాధించవచ్చన్నారు. నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రసేన్‌రెడ్డి, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి సురేష్‌బాబు, ఫయ్యూమ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ జట్టుతో హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్, ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

హోరాహోరీగా సాగిన మ్యాచ్

గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇరుజట్లు హోరాహోరీగా తలపడడంతో చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. మొదట బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. సత్యయాకీ 30 పరుగులతో రాణించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మేడ్చల్ జట్టు 19.3 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

స్త్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు సూచించారు. డిచ్‌పల్లిలోని స్త్రీశక్తి భవనంలో డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్వాయి మండలాలకు చెందిన వీవోలు, వోబీలు, వీవోఏలకు గురువారం నిర్వహించిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెల సమాఖ్య సభ్యులు రెండుసార్లు తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. సంస్థలో ఉన్న సభ్యులందరికీ స్త్రీనిధి సేవలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్త్రీనిధి రుణాలు మంజూరు గురించి ఎస్‌హెచ్‌జీ సమావేశాల్లో తీర్మాణం చేసిన తర్వాతనే అప్పు కోసం దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రతి సంఘం తప్పనిసరిగా సమృద్ధి, పొదుపులు చేసే విధంగా చూడాలన్నారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు లబ్ధిదారుల సమక్షంలోనే అప్పు దరఖాస్తు పూర్తి చేయాలని, అప్పు వాయిదాలు చెల్లించే వివరాలు సభ్యుల వారీగా ఎంట్రీ షీట్‌లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. గ్రామ సంఘాలు, ఏ, బీ, గ్రేడ్ లోనే ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డీపీఎం సంధ్యారాణి, స్త్రీనిధి మేనేజర్ సతీశ్, సీసీ సురేశ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు

వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక

నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్ అర్బన్): ఈ నెల 6 నుంచి గోదావరిఖనిలో జరగనున్న రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల కోసం నిజామాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లాకేంద్రంలోని స్ట్రాంగ్ జిమ్‌లో జూనియర్, యూత్ విభాగాల్లో సెలక్షన్స్ నిర్వహించారు. మమత, మేఘన, జ్యోతి, హన్మంత్ రావు, వినోద్, సోహైల్, శావెన్ ఎంపికయ్యారు. జట్టు మేనేజర్, కోచ్‌గా గోవింద్ వ్యవహరించనున్నాడని అసోసియేషన్ అధ్యక్షుడు సాయిలు తెలిపారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారులు

జాతీయ వాలీబాల్ జట్టు కెప్టెన్‌గా ప్రియాంక

బాన్సువాడ టౌన్(బాన్సువాడ): జాతీయ స్థాయి యువజన వాలీబాల్ టోర్నీలో రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా ప్రియాంక ఎంపికైందని పీఈటీ సురేందర్ తెలిపారు. మండలంలోని కొత్తాబాదికి చెందిన ప్రియాంక మధ్యప్రదేశ్‌లో జరుగుతున్న జాతీయ వాలీబాల్ టోర్నీలో తెలంగాణ జట్టును నడిపిస్తుందన్నారు.



ప్రియాంక

జిల్లా ఎక్సైజ్ సిబ్బందికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు

నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్‌అర్బన్): గుడంబా నియంత్రణలో సమర్థవంతంగా పని చేసిన జిల్లా ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ గురువారం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా అభినందించారు. నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ మహ్మద్‌సాదీక్ అలీ, మోర్తాడ్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఎస్‌హెచ్‌వోలు పటేల్ బానోత్, అవినాశ్, నాగరాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ ధర్మేందర్, నిజామాబాద్ డీటీఎఫ్ కవితలకు ఆయన ప్రశంసాపత్రాలు అందించారు. డిప్యూటీ కమిషనర్ నుంచి కానిస్టేబుల్ వరకు అంతా చిత్తశుద్ధితో పని చేసి 100 శాతం గుడుంబాను నియంత్రించారని, ఇదే ఉత్సాహంతో పని చేసి ఇతర ఎక్సైజ్ నేరాలను నియంత్రించాలని సూచించారు.



ప్రొవిజినల్ జాబితా విడుదల

నిజామాబాద్‌అర్బన్: జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిన చేపడుతున్న వివిధ పోస్టులకు సంబంధించి ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసినట్లు డీఎంహెచ్‌వో వెంకట్ తెలిపారు. జాబితాను www.nizamabad.telangana.govt.inలో ఉంచామని, అలాగే జిల్లా వైద్యశాఖ కార్యాలయంలోని నోటీసు బోర్డుపైనా ఉంచినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్టాఫ్ నర్సులు–16, ఫార్మాసిస్ట్–3, ల్యాబ్ టెక్నిషియన్–2 పోస్టులకు సంబంధించి ఈ నెల 9న ఉదయం 10 గంటలకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని, అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. అదే రోజు కలెక్టర్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించి, అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

రేపు వ్యాసరచన పోటీలు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): స్వామి వివేకానంద 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 'యువత మేల్కొనండి.. మీ శక్తి తెలుసుకోండి' అంశంపై శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని డిగ్రీ, పీజీ కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు రామకృష్ణ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సాయిప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి 8వ తేదీన ద్వారనగర్‌లోని ద్వారకనగర్ కమ్యూనిటీ హాల్‌లో స్పీచ్ కాంపిటీషన్ పోటీలు ఉంటాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.5 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.3 వేలు, తృతీయ బహుమతి కింద రూ. 2 వేల నగదు అందించనున్నట్లు పేర్కొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్: కాకతీయ యూనివర్సిటీ దూర విద్య విధానంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి ప్రవేశ పరీక్ష రాయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్మూర్‌లోని మిత్ర డిస్టేన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకపోయినా, పదో తరగతి పాస్/ఫెయిల్ అయిన 18 సంవత్సరాల వయసు నిండిన వారు ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 20. ఈ నెల 28వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెం.98492 78300, 96527 12300.

పంచాయతీలకు నిధుల వర్షం

- మూడేళ్లలో రూ.390.20కోట్లు
- సగటున ఒక్కో జీపీకి ఏటా రూ.30 లక్షలు
- మండల పరిషత్‌లకు అంతంత మాత్రమే



స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సర్పంచ్ పదవుంటే చాలు అనే రీతిలో ఈసారి గ్రామ పంచాయతీలపై నిధుల వర్షం కురిసింది. మేయర్లు, చైర్మన్లు కార్పొరేషన్ వరకు బాగానే ఉన్నా అభివృద్ధి నిధుల వాటా పూర్తిగా తగ్గి ఎంపీటీసీ, జెడ్పీటీసీల పరిస్థితి మాత్రం దారుణంగా తయారైంది. అధికారంగా వచ్చే నిధులపై ఆశలు వదిలేసి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల నిధులపై ఆధారపడాల్సిన పరిస్థితి. జిల్లా విభజనకు ముందు తర్వాత 323 గ్రామ పంచాయతీలకు గతంలో ఎన్నాడూ లేని విధంగా నిధులు వచ్చాయి.

రామారెడ్డి(ఎల్లారెడ్డి):

ఆర్థిక సంఘం, సాధారణ ప్లాన్, నాన్‌ప్లాన్ తదితర పద్దుల కింద విడుదలయ్యే నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకే జమ చేసేలా కేంద్రం జీవో ఇచ్చింది. దీంతో జిల్లా మండల పరిషత్‌లకు సంబంధం లేకుండా నేరుగా పంచాయతీలకే నిధులు అందాయి. తర్వాత వరుసలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు ప్రాధాన్యత కలిగింది. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికైన వారికి నిరాశే మిగిలింది. బీఆర్‌జీఎఫ్ మొత్తం రద్దు కాగా సీనరేజ్ నిధులు భారీగా తగ్గాయి.

మూడేళ్లలో 390కోట్ల20 లక్షల నిధులు

జిల్లా విభజన ముందు తర్వాత కామారెడ్డి జిల్లా పరిధిలోని 323 గ్రామ పంచాయతీలకు వరుసగా మూడు సంవత్సరాలు 390 కోట్ల,20లక్షల 23 వెల 322 నిధులు విడుదలయ్యాయి. ఈ నిధులను పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేశారు.

వివరాలు..

ఆర్థిక సంవత్సరం	మొత్తం నిధులు	రాష్ట్రం నిధులు
2015-16	41,45,31,451	2,71,37,941
2016-17	47,50,55,666	2,69,34,730
2017-18	30,12,43,322	98,96,763
మూడేళ్లలో మొత్తం నిధులు		3,90,20,23,322

జిల్లాపరిషత్‌కు మాత్రం నిధుల్లేవ్..

జిల్లా పరిషత్, మండల పరిషత్ గతంలో ఎన్నడు లేనివిధంగా దారుణంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిధుల్లో కోత విధించగా బీఆర్‌జీఎఫ్ తదితర పద్దుల కింద వచ్చే నిధులు కూడ రద్దయ్యాయి. దీంతో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ తమ కోటా కింద అభివృద్ధి పనులు చేసేందుకు నిధులు లేకుండా పోయాయి. అధికార పార్టీ సభ్యులైతే ఎంపీ, ఎమ్మెల్యే కోటా లేదా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే ప్రత్యేక నిధుల ద్వారా పనులు చేసే అవకాశం ఉంది. ప్రతిపక్షంకు చెందిన సభ్యులకు ఆ మాత్రం అవకాశం కూడా లేకుండా పోయింది. ఈ మూడేళ్లలో అనుకున్నంతగా ఇబ్బందులు లేకుండా పంచాయతీ పాలనను సర్పంచులు కొనసాగించారు. అయితే ప్రస్తుతం గ్రామాల్లో పరిశుద్ధ్యం పనులకు పంచాయతీ సిబ్బంది వేతనాలకు విద్యుత్ బిల్లులకే పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు అవుతున్నాయని మరిని నిధులు పెంచాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

నిధులు బాగానే వచ్చాయి..



గడిచిన మూడేళ్లలో నిధులు బాగనే వచ్చాయి. మరిన్ని నిధులు రావాల్సింది. వచ్చిన నిధులతో పరిశుద్ధ్యం, కరెంటు బిల్లులు, శానిటేషన్ తదితర పనులకు వినియోగిస్తున్నాం.

– అరవింద్‌గౌడ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి

మరుగుదొడ్డి లేదా.. కరెంట్ కట్..

- మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్ లేని ఇళ్లకు షాక్
- కరెంట్ కట్ చేసిన బల్దియా, విద్యుత్ అధికారులు
- పట్టణంలోని 40 ఇళ్లకు..



కామారెడ్డిలో మరగుదొడ్లులేని ఇంటికి విద్యుత్ కనెక్షన్‌ను తొలగిస్తున్న సిబ్బంది

కామారెడ్డిటౌన్: మరుగుదొడ్డి, సెప్టిక్‌ట్యాంక్‌లేని ఇంటియజమానులకు బల్ధియా అధికారులు షాక్ ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో ట్రాన్స్‌కో అధికారుల సహకారంతో 40మంది గృహాలకు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. గత 3 నెలలుగా మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంక్‌లు నిర్మించాలని హెచ్చరించినా స్పందించని గృహ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నామని కమీషనర్ రామాంజనేయరెడ్డి తెలిపారు. పాత పట్టణంలో ఆయా వార్డులో పర్యటించి చర్యలు చేపట్టారు. జనవరి 26 న ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటిస్తున్నామని అప్పటిలోపు ప్రతీఒక్క ఇంటికి మరుగుదొడ్డి, సెప్టిక్ ట్యాంక్ లేనివారు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీవో శైలజ, మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి, ట్రాన్స్‌కో అధికారి రమేష్, బల్ధియా సిబ్బంది పాల్గొన్నారు.

యువ కవితా సంకలనానికి దరఖాస్తుల ఆహ్వానం

బాన్సువాడ టౌన్(బాన్సువాడ): యువ కవితా సంకలనం కోసం యువతీ, యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు సంగం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకమని, సమాజం పట్ల వారి భావనలు అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని యువతలో స్ఫూర్తిని నింపేదిశగా యువత అభిప్రాయాలను తమ రచనల ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. 'సామాజిక అంశాలపై యువత పాత్ర' అనే అంశంపై కవితా సంకలనం రాసి yuvakavitha 2017@gmail.comకు మెయిల్ చేయాలని ఆయన సూచించారు. 15 నుంచి 35ఏళ్ల మధ్య యువతీయవకులు కవితాను రాసి పంపవచ్చన్నారు. 200 పదాలలోపు కవితాను రాయాలన్నారు. పూర్తి వివరాలకు 99897 15531, 9866138207కు సంప్రదించాలని ఆయన కోరారు.

సమ్మె నోటీసు అందించిన అంగన్‌వాడీ యూనియన్ నాయకులు



సమ్మె నోటీస్ అందజేస్తున్న దృశ్యం

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ జనవరి 17న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే స్కీం వర్కర్‌ల దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనడానికి కామారెడ్డి జిల్లా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు గురువారం సమ్మె నోటీస్ ఇచ్చారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా ఐసీడీఎస్ కార్యాలయ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు భారతి, సీఐటీయు జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ సబిత, నాయకుడు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కారెక్కనున్న బద్యానాయక్



బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బద్యానాయక్ శుక్రవారం కారెక్కనున్నారు. గాంధారి మండలం వెంకటాపూర్ తండాకు చెందిన బద్యనాయక్ 2012లో టీడీపీ పార్టి తరుపన పోటీ చేశారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరునున్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ముద్రపేరున్న బద్యానాయక్ టీడీపీలో కొనసాగారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో మంత్రి పోచారం టీఆర్‌ఎస్‌లో చేరినా బద్యనాయక్ టీడీపీలోనే కొనసాగారు. 3వేల మందితో టీఆర్‌ఎస్‌లో చేరనున్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి



అధ్యాపకులతో సమీక్షిస్తున్న డీఐఈవో ఒడ్డెన్న

గాంధారి(ఎల్లారెడ్డి): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, వచ్చే ఏడాదిలో ప్రవేశాలు పెంచేలా కృషిచేయాలని డీఐఈవో ఒడ్డెన్న, ప్రిన్సిపాల్ గోవింద్‌రాజులు, అధ్యాపకులను ఆదేశించారు. గురువారం ఆయన కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్యాపకులతో సమీక్షించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటించి తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేలా విద్యార్థుల తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

వచ్చే ఫిబ్రవరి ఒకటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, మార్చిలో థియరీ పరీక్షలు ఉంటాయని డీఐఈవో ఒడ్డెన్న అన్నారు. పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు ఈనెల 27న నైతిక విలువలు, 29న పర్యావరణంపై పరీక్షలు ఉంటాయని, మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ పరీక్షలు తప్పకుండా రాయాలన్నారు. ఈ పరీక్షలు రాయని విద్యార్థులు మెయిన్ పరీక్షల్లో పాసైనా ఫెయిల్ మెమో వస్తుందని, రెండో సంవత్సరంలో మళ్లీ రాయాల్సి ఉంటుందన్నారు.

చిట్టి చేతులతో గట్టిమేలు..



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మెయిన్‌రోడ్ బాన్సువాడ నుంచి సదరం సర్టిఫికెట్ కోసం కలెక్టరేట్‌కు వచ్చిన ఓ వికలాంగుడికి ఈ చిన్నారులు సాయంగా వచ్చారు. కామారెడ్డి బస్టాండ్‌లో దిగినప్పటి నుంచి కలెక్టరేట్ వరకు ఈ వీల్‌చైర్‌ను చిన్నారులే నెడుతూ వచ్చారు. కేవలం తమ ఇంటిపక్కనే ఉంటాడనే సంబంధంతోనే ఈ చిన్నారులు వికలాంగుడికి సాయం చేసేందుకు వచ్చారు. చిట్టిచేతులు గట్టి మేలే చేశాయి కదండి..

– సాక్షి ఫొటోగ్రాఫర్, కామారెడ్డి

మేతలేక.. మేపలేక..



ఒకప్పుడు సంక్రాంతి వస్తుందంటే చాలు గంగిరెద్దులతో ఇళ్లిళ్లు తిరుగుతూ కడుపు నింపుకునే వాళ్లు చూసి ఉంటాం. కాలం మారింది. కరువు కాటకాలు కారణంగా గంగిరెద్దులు మాయమయ్యాయి. వాటికి మేత వేయలేక పోషించలేక తప్పని పరిస్థితుల్లో అమ్మేసి ఇలా ఒంటిరిగానే భిక్షాటన చేస్తున్నారు. సిరిసిల్లా రాజన్న జిల్లా కోనారావు పేట మండలం కొండాపూర్‌కు చెందిన గంగిరెద్దుల రాజయ్యకు మూడు గంగిరెద్దుల ఉండేవి. మేత కొనలేక వేయలేక దిక్కులేని స్థితిలో వాటిని అమ్మేసి ఇలా ఉత్తి చేతులతోనే భిక్షాటన చేస్తున్నానని దీనంగా చెబుతున్నాడీ రాజయ్య. – మాచారెడ్డి

జాతి వైరాన్ని మరిచి..



జాతి వైరాన్ని మరిచి కుక్క, పంది స్నేహం చేస్తున్న సంఘటన ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. శునకం, పందితో కలిసి ఆటలాడుతూ కన్పించింది. శునకం, పంది స్నేహాన్ని చూసి స్థానికులు చర్చించుకుంటున్నారు. – ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి)



విద్యార్థులకు విహారయాత్రలు

- ప్రభుత్వ పాఠశాలలకు మొదటి సారిగా నిధులు మంజూరు
- ఒక్కో బడికి రూ. 8,400 కేటాయింపు

బిచ్కుంద(జుక్కల్): విద్యార్థుల్లో సుజనాత్మక శక్తి పెంచి వారిలో మేధస్సును పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా బాహ్య ప్రపంచంపై అవగాహన, చారిత్రక విషయాలపై పరిజ్ఞానం కల్పించడానికి విద్యార్థులను ఇక నుంచి విహార యాత్రలకు పంపించాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా మొదటి సారి ప్రభుత్వ పాఠశాలలకు నిధులు మంజూరు చేసింది. విద్యార్థులకు చదువుతో పాటు లోక విజ్ఞానం తెలియజేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉన్న పాఠశాలల విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ (విహార యాత్రలు) పంపించడానికి ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని పలు ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి నిధులు విడుదల చేసింది. యాత్రలకు 9, 10వ తరగతి విద్యార్థులకు విహార యాత్ర అవకాశం కల్పించారు. వంద మంది విద్యార్థులు ఉన్న పాఠశాలను ఎంపిక చేసి యాత్రకు అర్హులుగా నిర్ణయించారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 83 పాఠశాలల ఎంపిక

విహార యాత్రల కోసం జిల్లాలో 83 పాఠశాలలను ఎంపిక చేశారు. జిల్లాకు రూ. 69లక్షల 7వేల 200 నిధులు వచ్చాయి. ఒక్కో పాఠశాలకు ప్రభుత్వం రూ. 8,400 నిధులు విడుదల చేసి పాఠశాలల అకౌంట్లో జమ చేశారు. ఈ నిధులతో విహార యాత్ర వాహనం అద్దె, భోజనం కోసం వాడుకోవాల్సి ఉంటుంది. అయితే విహార యాత్రలకు రాష్ట్రం దాటి వెళ్లకూడదు. జనవరి 10వ తేదీలోగా యాత్రలు పూర్తి చేయాలని నిబంధనలు పెట్టింది. ప్రభుత్వ నిర్ణయంతో ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయుల్లో ఉత్సాహం కనబడుతోంది.

అనువైన ప్రదేశాలకు..

విద్యార్థులను పాఠ్యాంశాలకు అనుబంధంగా అనువైన ప్రదేశాలకే విహారయాత్రకు తీసుకెళ్లనున్నారు. చారిత్రక కట్టడాలు, ఆలయాలు, సైన్స్‌కు సంబంధించిన ప్రాజెక్టులోని ప్రదేశాలకు తీసుకెళ్లనున్నారు. దీంతో విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందనుంది. యాత్రల వల్ల 9, 10వ తరగతి విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది.

పాటించాల్సిన సూచనలు..

విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లే ముందు విద్యాశాఖ అధికారులతో అనుమతి తీసుకోవాలి. ఫిట్‌నెస్‌తో కూడిన ప్రభుత్వం నుంచి గుర్తిపు పొందిన సంస్థం వాహనం, విద్యార్థులకు టీచర్లు గైడ్‌గా వ్యవహరించాలి. ఉదయం 6 గంటలకు వెళ్లి సాయంత్రం వరకు ముగించాలి. విహార యాత్రలో భాగంగా రాత్రి ఎక్కడా బస చేసే అనుమతి ఉండదు.

నిధులు మంజూరయ్యాయి



విహార యాత్రల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో విద్యార్థులో సుజనాత్మక శక్తిని పెంచడానికి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. విద్యార్థులను విహార యాత్రలకు తీసుకువెళ్లడం వల్ల వారికి అవగాహన కలుగుతుంది.

–బాబూరావు, ఎంఈవో బిచ్కుంద

చాలా మంచి నిర్ణయం



తెలంగాణ ప్రభుత్వం మొదటి సారిగా విహార యాత్రలకు నిధులు మంజూరు చేయడం మంచి నిర్ణయం. విద్యార్థులకు లోక జ్ఞానం ఎంతో అవసరం. విద్యార్థులను పాఠ్యంశాలకు అనుబంధంగా చారిత్రాత్మక కట్టడాలు, సైన్స్ ప్రాజెక్టులకు తీసుకెళ్లి చూపించడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

–శివకాంత్, ఉపాధ్యాయుడు బిచ్కుంద



నవీపేటలో ఇరుకైన స్థలంలో కిక్కిరిసిన మేకల సంత

సంత.. తీరని చింత

- నవీపేట మేకల సంతలో సమస్యల తిష్ట
- ఇరుకైన స్థలంలో కొనసాగింపు
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- స్థలం మార్చాలని కలెక్టర్ ఆదేశించినా కదలని వైనం
- ఇష్టారాజ్యంగా గుత్తేదార్ల దోపిడీ

నవీపేట(బోధన్): ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన నవీపేట మేకల సంతలో సమస్యలు తాండవం చేస్తున్నాయి. ఆరెకరాల మార్కెట్ ప్రాంగణంలో కబ్జాదారులు తిష్టవేసి మూడెకరాలకు కుదించారు. రోజురోజుకు సంతకు వచ్చే వాహనాలు, మేకలు, వ్యాపారులు, వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోవడంలేదు. ఇరుకైన ప్రదేశంలో సంతను కొనసాగించాల్సి వస్తోంది. రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో ప్రతి శనివారం జరిగే ఈ సంతను పదేళ్ల కిందట నవీపేటకు మార్చారు. నవీపేటలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వ్యాపారులను ఒప్పించి ఇక్కడికి తీసుకువచ్చారు. దీనిని జీర్ణించుకోలేని సాటాపూర్ గ్రామ పెద్దలు కోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పు పెండింగ్‌లో ఉండగానే అనధికారికంగా నవీపేట జీపీ పాలకవర్గం వేలం పాటలు నిర్వహిస్తూ సంతను కొనసాగించింది. కానీ కోర్టు తీర్పు నవీపేటకు అనుకూలంగా రావడంతో ఈ ఏడాది అధికారికంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో వేలం పాట జరిగింది. ప్రతి యేటా సంత ద్వారా రూ. లక్షల్లో ఆదాయం వస్తుంది.

ఇరుకైన స్థలంలోనే కొనసాగింపు

పదేళ్ల కిందటికీ.. ఇప్పటికీ పరిస్థితులు మారాయి. సంతలో క్రయ విక్రయాలు పెరిగాయి. మహారాష్ట్రలోని పర్బణి, జాల్నా, ముథ్‌ఖేడ్, పూణే, ధర్మాబాద్‌లతో పాటు కర్ణాటక సరిహద్దు ప్రాంతాల నుంచి వ్యాపారులు శుక్రవారం సాయంత్రం నుంచే తమ మేకల వాహనాలతో సంతకు చేరుకుంటారు. వాహనాల సంఖ్య పెరగడంతో ఆలస్యంగా వచ్చే వాహనాలకు సంత ప్రాంగణంలో స్థలం లేకపోవడంతో బస్టాండ్, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో పార్కింగ్‌కు అనుకూలంగా వాడుకుంటున్నారు. అలాగే సంత చుట్టూ ఉన్న నివాస గృహాల ముందు వాహనాలను నిలిపి బేరసారాలు కొనసాగిస్తున్నారు. ఆవరణలో సీసీ లేకపోవడంతో వర్షాకాలంలో బురదమయంగా మారుతోంది.

ట్రాఫిక్‌కు అంతరాయం

నవీపేట సంత బాసర రహదారి పక్కనే కొనసాగుతుండడంతో ప్రతి శనివారం తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. నవీపేటలోని కాలనీలకు వెళ్లే అంతర్గత దారులతో పాటు ప్రధాన రహదారి వెంబడి వాహనాలు నిలపడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాసరకు వెళ్లే వాహనాలకు కూడా ఈ ట్రాఫిక్ సమస్య అంతరాయం కలిగిస్తోంది. పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినా మార్కెట్ ప్రాంగణంలో ట్రాఫిక్‌ను అదుపు చేయలేకపోతున్నారు.

రోగాల బారినపడుతున్న స్థానికులు

నవీపేట మధ్యలోని ఇరుకైన ప్రదేశంలో ప్రతి శుక్రవారం వారాంతపు కూరగాయల సంత జరుగుతుంది. ఆ చెత్తా చెదారం తీయక ముందే శుక్రవారం సాయంత్రం నుంచి మేకల వాహనాలు సంతకు వచ్చేస్తున్నాయి. మేకల వాహనంలోని పేడను ఇక్కడే పారేయడంతో దుర్గంధం వ్యాపిస్తుంది. చుట్టూ నివాస గృహాలు, పాఠశాలలు, వ్యాపార సముదాయాలు ఉండడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. వర్షాకాలంలోనేనైతే బయటకి రావాలంటే జంకుతున్నారు. దుర్గంధం, దుమ్ము, దూళిలతో చిన్నారులు, యువకులు, పెద్దలు ఆస్తమా, గుండె జబ్బులతో బాధపడుతున్నారు. దుమ్ము దూళిలతోనే రోగాలు వస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.



చనిపోయిన మేకలను రోడ్డుపై పడేసిన దృశ్యం



బస్టాండ్ ప్రాంగణంలో నిలిపిన మేకల వాహనాలు

కలెక్టర్ ఆదేశించినా కదలని వైనం

ట్రాఫిక్ సమస్యతో పాటు జబ్బుల బారిన పడుతున్నామని సంతను ఇక్కడి నుంచి తరలించాలని మూడేళ్ల కిందట గ్రామస్తులు అప్పటి కలెక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో స్పందించిన ఆమె సంతను మార్చాలని ఎంపీడీవో నారాయణను ఆదేశించారు. నవీపేట శివారులోని ఆశానగర్ కాలనీ సమీపంలో ఆయన 5 ఎకరాల విశాలమైన ప్రదేశాన్ని ఎంపిక చేశారు. కానీ గుత్తెదారులు చక్రం తిపడంతో మార్పు అంశం అటకెక్కింది. అంతలోనే కలెక్టర్ బదిలీ కావడంతో పట్టించుకునేవారే కరువయ్యారు.

దోపిడీ

ఏడాది కిందటి వరకు అనధికారికంగా సాగిన సంత వేలంలో రూ. లక్షల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది నుంచి అధికారికంగా వేలం పాటను నిర్వహించగా రూ. 10 లక్షల 30 వేలకు పలికింది. కొంత కాలంగా సిండికేటుగా ఏర్పడుతున్న గుత్తేదారులు అనుకున్న ధరలో వేలం పాడారు. ఈ ఏడాది కూడా గుత్తేదారులు సిండికేటుగా మారి సంతను దిక్కించుకున్నారు. సంతకు వచ్చే మేకతో పాటు వాహనాలకు పాలకవర్గం, అధికారులు రుసుములను నిర్ణయించారు. దీనికి అనుగుణంగానే వసూలు చేయాలి. లారీ, పెద్ద వాహనాలకు రూ. 100 చొప్పున, మధ్యంతర వాహనాలకు రూ. 50 చొప్పున, ఆటో, ట్రాలీ ఆటోలకు రూ. 30 చొప్పున, మేక, గొర్రెకు రూ. 2 చొప్పున వసూలు చేయాలని ధరలను నిర్ణయించారు. కానీ గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. నిర్ణయించిన ధరలకు కాకుండా రెండింతలు, మూడింతలు వసూలు చేస్తున్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు వెళ్లినా స్పందన కరువైంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సంతను తరలించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

దుర్గంధంతో ఇబ్బందులు



సంతకు ఆనుకుని మా ఇల్లు ఉంది. ప్రతి శనివారం మా ఇంటి చుట్టూ వాహనాలు, మేకలతో నిండిపోతుంది. బయటికి రావాలంటే కష్టమే. ప్రాంగణాన్ని శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వస్తుంది. వర్షా కాలంలో వాసనను భరించలేకపోతున్నాం. సంతను వేరే ప్రాంతానికి మార్చాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందించడం లేదు.

–యెర్ర ధనంజయ, గ్రామస్తుడు, నవీపేట

ఇరుకుగా ఉంది



నేను ప్రతి శనివారం మేకల సంతకు వస్తాను. రోజురోజుకు క్రయవిక్రయాలు పెరుగుతున్నాయి. సంతకు వచ్చే వాహనాలు, మేకల సంఖ్య పెరుగుతోంది. సంతలో నిలబడాలంటే ఇబ్బందిగా ఉంటుంది. విశాలమైన ప్రదేశాన్ని కేటాయిస్తే బాగుంటుంది.

–ఎస్.రవి, వ్యాపారి, నిజామాబాద్

స్థలం మార్పునకు తీర్మానం రూపొందించాం



నవీపేట మేకల సంతకు అనువైన స్థలాన్ని కేటాయించాలని ఇటీవల జరిగిన పాలక వర్గ సమావేశంలో తీర్మానం రూపొందించారు. ట్రాఫిక్ సమస్య, దుర్గంధం తదితర సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ తీర్మానం రూపొందించడం జరిగింది. గతంలో స్థలాన్ని చూడమని ఆదేశాలు వచ్చాయి. కానీ కొన్ని అనివార్య కారణాలతో ఎంపిక చేయలేదు. తీర్మానం కాపీని ఉన్నతాధికారులతో పాటు ఎంపీ, ఎమ్మెల్యేకు పంపిస్తాం. ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు కూరగాయల సంత ఇక్కడే జరుగుతుంది.

–విజయ్‌కుమార్, జీపీ కార్యదర్శి, నవీపేట



పాఠశాల గోడలపై వేసిన పేయింటింగ్

ఆ బడికి.. తన్నీరే పెన్నిధి

■ సొంత డబ్బులతో పాఠశాల అభివృద్ధి ■ ఆదర్శంగా నిలుస్తున్న బూర్గుల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు
■ బడి బాగు కోసం రూ. 3 లక్షల వరకు వెచ్చించిన తన్నీరు కృష్ణారావు

ఆ పాఠశాలకు పెన్నిధి ఆయన. సొంత డబ్బులతో బడి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారు. రూ. 3 లక్షలు సొంత డబ్బు వెచ్చించి వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అలాగే స్కూల్‌లో పిల్లలతో అడుగడుగునా మొక్కలు నాటించి పెంచుతున్నారు. ఇతరుల సహాయంతో విద్యార్థులకు అవసరమయ్యే మరిన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు గాంధారి మండలం బూర్గుల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన్నీరు కృష్ణారావు. - గాంధారి(ఎల్లారెడ్డి)

గాంధారి మండలం బూర్గుల్ ప్రాథమిక పాఠశాలకు రెండేళ్ల క్రితం బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు తన్నీరు కృష్ణారావు ఆ స్కూల్ అభివృద్ధి కోసం ఎంతో గానో పాటుపడుతున్నారు. సుమారు రూ. 3 లక్షల సొంత డబ్బులు వెచ్చించి పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారు. పాఠశాలలో 45 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులున్నారు. పాఠశాల గదులతో పాటు ఖరీదైన టాయిల్స్ వేయించి మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించారు. పాఠశాల గోడలకు రంగులు వేయించి విద్యార్థులకు ఉపయోగపడేలా పేయింటింగ్ వేయించి పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాల సమీపంలో గల నీటి ట్యాంకు నుంచి పైపులైను వేసి పాఠశాల అవసరాలకు, మొక్కలకు నీళ్లు అందిస్తున్నారు. విద్యార్థులకు మొక్కల కోసం ప్రత్యేకంగా వాటర్ ట్యాంకు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం, మరుగుదొడ్లలో నల్లాలు ఏర్పాటు చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేశారు. హరితహారం మొక్కలను పశువులు పాడు చేయకుండా పాఠశాల ఆవరణ చుట్టూ కంచె వేయించి జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు సహకారంతో గేటు అమర్చారు. కామారెడ్డి రోటరీ క్లబ్ వారి సహకారంతో విద్యార్థులకు డెస్క్‌లతో కూడిన బెంచీలు చేయించారు. పాఠశాల ఆవరణలో మామిడి, జామ, దాదినిమ్మ, కరివేపాకు, బొప్పాయి, ఉసిరి మొక్కలతో పాటు వివిధ రకాల పూలమొక్కలను నాటారు. వీటితో పాటు కిచెన్ గార్డెన్‌లో భాగంగా వంకాయ, టమాట, మెంతి, ఉల్లి, బెండ తదితర కూరగాయల మొక్కలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. తరగతి గదుల్లో ప్రొజెక్టర్ ద్వారా డిజిటల్ పాఠాలు బోధిస్తున్నామని ప్రధానోధ్యాయుడు తెలిపారు. గత నెల 22న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. అంకితభావంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావును అభినందించి శాలువాతో సన్మానించారు. వేసవిలో మొక్కలకు నీళ్లు అందించడానికి నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

పాఠశాలను ఆదర్శంగా నిలుపుతా..



పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దాలనేది నా ఆశయం. గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను. నేను పాఠశాలకు వచ్చినప్పుడు ఎలాంటి సౌకర్యాలు లేవు. చుట్టూ కంచె లేదు. తాగడానికి నీళ్లు లేవు. గదులు సరిగ్గా లేవు. పాఠశాలను చూడగానే ఏదైనా చేయాలని అనిపించింది. అందుకే కంచె వేయించి మొక్కలు నాటి పెంచాం. ప్రస్తుతం వాతావరణం ఆహ్లాదంగా ఉన్నది. ప్రతిఒక్కరూ పాఠశాలను బాగా అభివృద్ధి చేశారని నాతో అంటుండడం ఆనందంగా ఉంది.

–కృష్ణారావు, ప్రధానోపాధ్యాయుడు, బూర్గుల్ ప్రాథమిక పాఠశాల



బూర్గుల్ ప్రాథమిక పాఠశాల





పాఠశాల ఆవరణలో పెంచిన మొక్కలు



హెచ్‌ఎం కృష్ణారావును సన్మానిస్తున్న కలెక్టర్(ఫైల్)

విలీనం.. విద్యకు దూరం

■ ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల విలీనంతో ఇబ్బందులు
■ దూరం కావడంతో ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు

కమ్మర్‌పల్లి: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేసే ప్రక్రియ విద్యార్థులకు దూరం చేస్తోంది. సమీప ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాల విలీనం చేయడంతో దూరం కారణంగా తమ పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు ఆసక్తి కనబరచడం లేదు. చిన్న పిల్లలను అంత దూరం పంపేందుకు ఇష్టపడడం లేదు. దీంతో ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు.



ఉప్లూర్‌లోని ప్రీస్కూల్‌కు హాజరైన పిల్లలు

విలీనంతో విద్యార్థులకు ఇక్కట్లు

కమ్మర్‌పల్లి మండలంలోని 11 గ్రామాలకు గాను 36 ప్రధాన కేంద్రాలు, 5 మినీ కేంద్రాలు కలిపి మొత్తం 41 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో 387 మంది గర్భిణులు, 374 మంది బాలింతలు, 1,292 మంది టీహెచ్‌ఆర్ పిల్లలు(7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలు), 820 మంది ప్రీ స్కూల్ పిల్లలు(రెండున్నర సంవత్సరాల నుంచి ఆరేళ్ల లోపు పిల్లలు) ఉన్నారు. 41 కేంద్రాల్లో నుంచి 26 కేంద్రాలను సమీప ప్రాథమిక పాఠశాలల్లో మూడు నెలల క్రితం విలీనం చేశారు. కమ్మర్‌పల్లి గాంధీనగర్ ఉన్న 47 నంబరు అంగన్‌వాడీ కేంద్రం, ఉప్లూర్‌లోని 97, 98, 225, 231 నంబరు కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. హాసకొత్తూర్‌లో 35, 36, 37, 226 నంబరు గల కేంద్రాలను ప్యాట ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. బషీరాబాద్‌లో 19, 20, 21, 228, 229 నంబరు గల కేంద్రాలను పాత గ్రామపంచాయతీ వెనుక గల ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. చౌట్‌పల్లిలో 25, 26, 230 నంబరు గల కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. అమీర్‌నగర్‌లో 02, 297 నంబరు కేంద్రాలను గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. ఇనాయత్‌నగర్‌లో 134 నంబరు కేంద్రాన్ని, 302 (సర్పంచ్ తండా) కేంద్రాన్ని సమీపం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేశారు. నర్సాపూర్‌లో 101 నంబరు కేంద్రాన్ని, కోనాపూర్‌లో 150, 167, 241 నంబరు కేంద్రాలు, కోనాసముందర్‌లో 227 కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేశారు. గర్భిణులు, బాలింతలు, టీహెచ్‌ఆర్ పిల్లలకు ఇదివరకు ఉన్న కేంద్రాల్లోనే పౌష్టికాహారం అందిస్తున్నారు.

దూరంతో అనాసక్తత..

ప్రీస్కూల్ పిల్లలకు విలీనం పాఠశాలలు దూరంగా ఉండడంతో తల్లిదండ్రులు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఉప్లూర్ పరిధిలో శ్రీరాజరాజేశ్వరనగర్‌కు చెందిన పిల్లలను 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు పంపడంలో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ప్రీ స్కూల్ పిల్లల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. హాసాకొత్తూర్‌లో నాలుగు కేంద్రాలను ప్యాట ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయగా, దూరం భారంతో పిల్లలను పాఠశాలకు పంపడం లేదు. అమీర్‌నగర్, కోనాపూర్, నర్సాపూర్, ఇనాయత్‌నగర్, తండాల్లోని కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేశారు. తండాలు గ్రామానికి దూరంగా ఉండడంతో పిల్లలను పాఠశాలకు పంపడం లేదు. హాజరు శాతం సగానికి పడిపోతోంది. ఈనేపథ్యంలో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడానికి మొగ్గు చూపుతున్నారు. దూరభారంతో ప్రీ స్కూల్‌కు రాలేకపోతున్న పిల్లలకు పాత కేంద్రంలోనే కొనసాగించాలని పలువురు కోరుతున్నారు. వీలుకాని పక్షంలో వాహనాలు ఏర్పాటు చేసి పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లాలని కోరుతున్నారు.

“ పాఠశాలకు ఎలా పంపాలి



నా కొడుకుకు నాలుగేళ్లు. ఇక్కడ ఉన్న సెంటర్‌కు కాకుండా ఉప్లూర్‌లోని ప్రాథమిక పాఠశాలకు పంపమంటున్నారు. మా గ్రామానికి స్కూల్ 3 కిలో మీటర్ల దూరం ఉంది. ఎలా పంపించాలి. దూరం భారంతో స్కూల్‌కు పంపించడం లేదు.

–లహరి, ఆర్‌ఆర్ నగర్

సెంటర్‌ను ఇక్కడికే మార్చాలి



మా ఊర్లే ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను దూరంలోని ఉప్లూర్‌కు మార్చారు. మూడేళ్ల బాబు ఉన్నాడు. అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించాలంటే వెళ్లడం లేదు. సెంటర్ ఇక్కడికే మార్చితే సౌకర్యంగా ఉంటుంది. ”

–లావణ్య, ఆర్‌ఆర్ నగర్

ప్రహసనంగా మారిన పశువైద్యం


నిరసన వ్యక్తం చేస్తున్న బాధితుడు

బోధన్: పశుసంవర్ధక శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనితీరు ఇష్టారాజ్యంగా మారింది. బోధన్ పట్టణంలోని రాకాసీపేట్ ప్రాంతంలో గల పశువైద్యశాల నామమాత్రంగానే మారింది. ఇక్కడ ఏడీ స్థాయి వైద్యుడు, సిబ్బంది ఉన్నా.. సకాలంలో పశువుల కు వైద్యం అందడం లేదు. పట్టణంలోని 25వ వార్డు పరిధి రెంజల్ బేస్ ప్రాంతానికి చెందిన ఎండీ మోసిన్ అస్వస్తతకు గురైన మేకను తీసుకొని పశువైద్యశాలకు గురువారం వచ్చాడు. పశు వైద్యశాల ఏడీ నసీరుద్దీన్ అందుబాటులో లేరు. దీంతో పశు వైద్యశాల సహాయకుడు షామోద్దీన్ చికిత్స చేశాడు. అతడు ఇంజక్షన్ ఇచ్చిన కొంత సేపటికే మేక ప్రాణాలొదిలింది. అసలు రోగం తెలియక చికిత్స వల్లనో.. లేక వైద్యం వికటించిందో కాని మేక తనువు చాలించిందని బాధితుడు మోసిన్ ఆవేదన వ్యక్తం చేశాడు. మృతి చెందిన మేకను వైద్యశాల ఎదుట ఉంచి నిరసన వ్యక్తం చేశాడు. ఇక్కడ వైద్యుడు ఎప్పుడు అందుబాటులో ఉండడని, సిబ్బందే వైద్యం చేస్తారని బాధితుడు తెలిపాడు. గతంలో నాలుగు మేకలు ఇలాగే ప్రాణాలు కోల్పోయాయన్నాడు. ఆస్పత్రి సహాయకుడిని వివరణ కోరగా, వైద్యుడు సెలవులో ఉన్నాడని తెలిపాడు. మేకకు ఇన్ఫెక్షన్ రావడంతో మృతి చెందిందని తెలిపాడు.

కల్లు దుకాణంపై ఎక్సైజ్ దాడులు

- 52 కిలోల క్లోరల్ హైడ్రేట్, 2 కిలోల అల్ఫ్రాజోలం స్వాధీనం
- ముగ్గురి అరెస్ట్, పరారీలో ప్రధాన నిందితుడు


వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

కామారెడ్డి క్రైం: కల్లు దుకాణంపై దాడి చేసిన ఎక్సైజ్ అధికారులకు భారీ మొత్తంలో నిషేధిత మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని ఒకటో నెంబర్ కల్లు దుకాణంలో దాడి చేయగా, 52 కిలోల క్లోరల్ హైడ్రేట్, రెండు కిలోల ఆల్ఫ్రాజలోం పట్టుబడిందని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో గురువారం ఆయన ఎక్సైజ్ సీఐ ఫణిందర్‌రెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జంగంపల్లిలోని ఒకటో కల్లు దుకాణంలో అధికారులు దాడులు నిర్వహించారు. ముందుగా కల్లు నమూనాలను సేకరించి పరీక్షలు జరిపారు. కల్లులో మత్తు పదార్థాలను వినియోగిస్తున్నట్లు గుర్తించి, దుకాణం, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. దీంతో 52 కిలోల క్లోరల్ హైడ్రేట్, 2 కిలోల ఆల్ఫ్రాజోలం పట్టుబడింది. దుకాణాన్ని నిర్వహిస్తున్న భూమన్నగారి సిద్ధాగౌడ్, కందునూరి నరేశ్‌గౌడ్, మీసాల ప్రవీణ్‌గౌడ్‌లను అరెస్ట్ చేశారు. గ్రామానికి చెందిన మహిపాల్‌గౌడ్, స్వామిగౌడ్, ప్రసాద్‌గౌడ్, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్ కల్లు విక్రయానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్‌లను ఇది వరకే పొంది ఉన్నారు. వారంతా కలిసి గ్రామంలో కల్లు విక్రయాలు చేపడుతున్నారు. వీరిలో మహిపాల్‌గౌడ్ కల్లులో కలిపే మత్తు మందులను సరఫరా చేస్తుంటాడని, ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. పట్టుకున్న మత్తు మందుల విలువ రూ.8.50 లక్షలు ఉంటుందని చెప్పారు.

కంది రైతులకు శుభవార్త

నిజామాబాద్ అగ్రికల్చర్ (నిజామాబాద్ అర్బన్):

ఉమ్మడి జిల్లాలోని కంది రైతులకు శుభవార్త.. కేంద్ర ప్రభుత్వం కందులు క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.5,450గా నిర్ణయించింది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఇప్పటికే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో 9, నిజామాబాద్‌లో 7 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పుడిప్పుడే కంది పంట మార్కెట్‌లోకి వస్తుంది. ప్రస్తుతం కందికి మార్కెట్‌లో రూ.3500–4200లోపే దళారులు చెల్లిస్తున్న తరుణంలో కేంద్రప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో దాదాపు 2 వేల ఎకరాలు, కామారెడ్డిలో 8వేల ఎకరాల్లో కంది పంట సాగైంది. పంట ప్రస్తుతం కంది చేతికొచ్చే దశలో ఉంది. కందికి మార్కెట్‌లో ఉన్న ధరతో గిట్టుబాటు కాదని రైతు దిగాలు పడుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ నోడల్ ఏజెన్సీ ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించింది. అలాగే, గతేడాది రూ.5,050గా ఉన్న మద్దతు ధరను రూ.5,450కి పెంచింది. 12 తేమ శాతం ఉన్న కందులకు మద్దతు ధర చెల్లించనున్నారు.

16 కేంద్రాలు

ఉభయ జిల్లాల్లో కలిపి 16 కొనుగోలు



కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. నిజామాబాద్ జిల్లాలో.. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఐడీసీఎంఎస్), బోధన్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ (ఐడీసీఎంఎస్)లతో పాటు కల్దూర్కి, సాలూర, డొంకేశ్వర్, అర్గుల్ సొసైటీలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇక, కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి, గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీలతో పాటు తాడ్వాయి సొసైటీ పరిధిలోని ఎర్రపహాడ్, బోర్లం సొసైటీ పరిధిలోని కోనాపూర్, బిచ్కుంద, పిట్లం, జుక్కల్, మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పుల్కల్ సొసైటీలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారు.

పూర్తి పంటను సేకరించేలా ..

ఉమ్మడి జిల్లాలో గతేడాది కన్నా కంది సాగు తక్కువగా విస్తీర్ణంలో సాగైంది. దీంతో పంట దిగుబడిని పూర్తిగా సేకరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. గతేడాది ఉమ్మడి జిల్లాలో 20 వేల ఎకరాల్లో పంట సాగు కాగా, ప్రస్తుతం 10వేల ఎకరాల్లోనే సాగు చేశారు. ఆర్మూర్ ప్రాంతం రైతులు కందిని అంతర పంటగా సాగుచేస్తారు. ఇలా సాగు చేయడం వల్ల ఎకరానికి 1 నుంచి 1.5 క్వింటాళ్లు, మొత్తం కంది పంటనే సాగు చేస్తే 5–6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రైతులకు గిట్టుబాటు కావాలంటే కనీసం రూ.6వేలకు పైగా ధర ఉండాలి. ఎకరం కంది సాగు కోసం రైతులు దాదాపు రూ.8 వేల వరకు ఖర్చు చేస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలుకు రూ.4200లోపే దళారులు చెల్లిస్తున్నారు. మార్కెట్‌లోకి పంట రావడం మొదలైతే ధర మరింత తగ్గనుంది. ఈ నేపథ్యంలోనే కేంద్రప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

- కనీస మద్దతు ధర రూ.5450
- మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లకు కేంద్రం సిగ్నల్
- కామారెడ్డిలో 9, నిజామాబాద్‌లో 7 కేంద్రాలు ఏర్పాటు

సోమవారం నుంచి కేంద్రాలు ప్రారంభం



ఉమ్మడి జిల్లాల్లోని కంది కొనుగోలు కేంద్రాలను సోమవారం నుంచి ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రైతులందరూ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి. పట్టా పాస్‌బుక్, బ్యాంకు ఖాతా, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో పాటు ఏఈవో, వీఆర్వోల నుంచి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలి. ఒక్కో రైతు రోజుకు 25 క్వింటాళ్లు మాత్రమే విక్రయించాలి.

– చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ మేనేజర్

అయ్యప్ప భక్తుడిపై పోలీస్ జులుం

ఫిర్యాదు చేసేందుకు వెళ్తే..

చేయి చేసుకున్న హెడ్ కానిస్టేబుల్

- రాస్తారోకోకు దిగిన స్వాములు
- నస్రుల్లాబాద్‌లో గంట పాటు ఉద్రిక్తత

నస్రుల్లాబాద్ (బాన్సువాడ): అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిపై ఓ పోలీసు కానిస్టేబుల్ జులుం ప్రదర్శించాడు. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన భక్తుడిపై చేయి చేసుకోవడంతో అయ్యప్ప స్వాములంతా కలిసి ఆందోళనకు దిగారు. సదరు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసే వరకుఆందోళన విరమించబోమని భీష్మించారు. నస్రుల్లాబాద్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలు.. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన బాలకృష్ణ అయ్యప్ప మాల వేసుకున్నాడు. ఇంటి వద్ద ఆయన భార్యతో ఇరుగుపొరుగు వారు గొడవ పెట్టుకోగా, బాలకృష్ణ పోలీసుల సాయం కోసం స్థానిక ఠాణాకు గురువారం ఉదయం వెళ్లాడు. ఎస్సై అనిల్‌రెడ్డితో తన గోడు వెళ్లబోసుకోగా, పిటిషన్ ఇచ్చి వెళ్లాలని సూచించాడు. కిందిస్థాయి సిబ్బందికి పిటిషన్ ఇవ్వగా, పిటిషన్‌ను సరిచూసుకోమని ఓ కానిస్టేబుల్ చెప్పాడు. దీంతో ఆయన ఫిర్యాదు కాపీని తన మొబైల్ ఫోన్‌లో ఫొటో


భక్తులను సముదాయిస్తున్న డీఎస్పీ నరసింహారావు

తీయబోగా, అక్కడే ఉన్న హెడ్ కానిస్టేబుల్ అజ్మత్ బాలకృష్ణపై శివాలెత్తాడు. నోటికొచ్చినట్లు తిడుతూ, చేయి చేసుకున్నాడని బాధితుడు తెలిపాడు. మతపరమైన దూషణలు చేయడమే కాకుండా చెంప చెల్లుమనిపించాడని వాపోయాడు.

ఎవరికైనా చెబితే మీరు పెట్టిన కేసును తిప్పి మీపైనే కేసు పెడతానని హెచ్చరించడంతో ఏం చేయాలో తెలియని బాలకృష్ణ గురుస్వామి వినయ్ కుమార్ వద్దకు వెళ్లి జరిగిన విషయం చెప్పాడు.

దీంతో బాన్సువాడ సన్నిదానం అయ్యప్ప భక్తులతో పాటు స్థానికులు నస్రుల్లాబాద్‌లో ఆందోళనకు దిగారు. అయ్యప్ప భజన చేస్తూ గంటపాటు రాస్తారోకో చేయడంతో రాకపోకలు స్తంభించాయి. సమాచారమందుకున్న డీఎస్పీ నరసింహారావు అక్కడకు చేరుకొని స్వాములతో మాట్లాడారు. అయితే, దాడి చేసిన అజ్మత్‌ను సస్పెండ్ చేసే వరకు ఆందోళన విరమించబోమని భక్తులు స్పష్టం చేశారు. అయ్యప్ప స్వరూపంగా భావించే కన్నెస్వామిపై చేయి చేసుకొని తమ ఆత్మగౌరవం దెబ్బ తీసిన కానిస్టేబుల్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అయితే, సమగ్ర విచారణ జరిపి హెడ్‌కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇవ్వడంతో అయ్యప్ప భక్తులు శాంతించారు.


భార్య మృతికి కారణమైన భర్తకు జీవిత ఖైదు

నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): భార్యను చిత్రహింసలకు గురి చేసి ఆమె మృతికి కారణమైన భర్తకు జీవిత ఖైదు విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జీ సుదర్శన్ గురువారం తీర్పు చెప్పారు. పిట్లం మండలం గడ్డ గూండ్ల తండాకు చెందిన రామావత్ రాజు, లలితలకు 2015లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కట్నం కింద రూ.50 వేల కట్నం, రెండు తులాల బంగారం ఇచ్చారు. మద్యానికి బానిసైన రాజు భార్యను రోజూ చిత్రహింసలకు గురిచేస్తూ వచ్చాడు. వేధింపులు తట్టుకోలేని లలిత 2016 మార్చి 14న ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పటించుకుంది. తీవ్ర గాయాలైన ఆమెను నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో పోలీసులు రాజుపై కేసు నమోదు చేసి, కోర్టులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు గురువారం విచారణకు రాగా, సాక్ష్యధారాలను పరిశీలించిన న్యాయమూర్తి సుదర్శన్.. నేరం రుజువు కావటంతో రాజుకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుదర్శన్‌రెడ్డి వాదించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): అక్రమంగా తరలిస్తున్న 5.20 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు గురువారం పట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్‌లో గల కిరాణ వ్యాపారి అశోక్ పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, మరోచోటికి ఆటోలో తరలిస్తున్నట్లుగా సమాచారం అందడంతో ఏఎస్‌వో తనూజ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఆటోను స్వాధీనం చేసుకొని సదరు వ్యాపారిపై కేసు నమోదు చేసిన అధికారులు.. పట్టుకున్న బియ్యాన్ని ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు తరలించారు.


పట్టుబడిన బియ్యం, నిందితుడితో అధికారులు





అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా..

సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



వెండితెర



ఎంసీఏ
ప్రియా ఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

2 కంట్రీస్
దర్శన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

రాజంపేట మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మృతి



రాజంపేట: మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తుమ్మల పుష్పమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె 1996లో రాజంపేట ఎంపీటీసీగా విధులు నిర్వహించారు. ఆమె అకాల మరణంతో పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు. స్థానిక సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి, ఉపసర్పంచ్ ఆముద నాగరాజు, ఎంపీటీసీ గుర్రాల రవికుమార్, రాణి, సుదర్శన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్లవెల్లి అశోక్ తదితరులు పరామర్శించారు.

మరుగుదొడ్డి లేకుంటే జరిమానా

మాచారెడ్డి: మరుగుదొడ్డి నిర్మించుకోకపోతే వారికి జరిమాన విధించాలని మండలంలోని ఘన్‌పూర్(ఎం) గ్రామసభలో గురువారం ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. అలాగే మరుగుదొడ్డి నిర్మించుకోని వారికి ప్రభుత్వ పథకాలు బంద్ చేయించాలని తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ సుదర్శన్‌గౌడ్ మాట్లాడారు. సోమంరాపేట, రత్నగిరిపల్లి, లచ్చాపేట్, వాడి, లక్ష్మీరావులపల్లిలో జరిగిన సభల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తీర్మానాలు చే శారు.

నేడు వాహనాల వేలం

బీబీపేట: మండల కేంద్రంలోని పోలిస్‌స్టేషన్‌లో శుక్రవారం వాహనాలను వేలం పాట నిర్వహించనున్నట్లు బీబీపేట ఎస్సై శోభన్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017లో గుర్తు తెలియని వ్యక్తులచే వదిలేయబడిన ద్విచక్ర వాహనాలను వేలం వేస్తామన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బీబీపేట పీఎస్‌లో తహసీల్దార్‌తో పాటు ఎంవీఐ సమక్షంలో వేలం ఉంటుందని తెలిపారు.

15మందికి ఇళ్లు మంజూరు

భిక్కనూరు: మండలంలోని భాగిర్తిపల్లి గ్రామంలో దళితులకు 15 ఇండ్లను ఆర్డీవో శ్రీను మంజూరు చేశారు. ఇల్లులేని దళితులకు 15 మందిని గుర్తించి వారికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంపీడీవో గోపాల్‌రావు, ఎంపీపీ తొగరి సుదర్శన్, సర్పంచ్ శ్రీశైలం ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



మాట్లాడుతున్న ఎంపీపీ లద్దూరి మంగమ్మ



అంచనూర్‌లో..

కామారెడ్డి రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవడానికోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి ఎంపీపీ లద్దూరి మంగమ్మ సూచించారు. గురువారం కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి, సరంపల్లి, శాబ్దిపూర్ గ్రామాల్లో ఆయా గ్రామల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నిట్టు వెంకట్‌రావు, ముల్కరాజు, గరిగె పద్మనర్సాగౌడ్, వైస్ ఎంపీపీ పోలీస్ కృష్ణాజీరావు, ఉపసర్పంచ్‌లు రాజేందర్, భూమయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అంచనూర్‌లో గ్రామ సభ

దోమకొండ: మండలంలోని అంచనూర్‌లో సర్పంచ్ లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి తీర్మానాలు చేశారు. సీసీ రోడ్డు మురికి కాలువలు నిర్మించాలని కోరారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్, కారోబార్ సత్యానారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'చలో కామారెడ్డి' కరపత్రాల ఆవిష్కరణ

భిక్కనూరు: ఆటో, ట్రాలీ డ్రైవర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తు జనవరి 8న కామారెడ్డిలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ఆటోడ్రైవర్లు తరలిరావాలని భిక్కనూరు మండల ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.నాగులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఛలో కామారెడ్డికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆటోడ్రైవర్లకు చదువుతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు, బ్యాడ్జీ నంబర్లను ఇవ్వడంతో పాటు ఆటో కార్మికులకు వడ్డీలేని రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. భిక్కనూరు మండల నాయకులు సిద్ధరాములు, స్వామి, కుమార్, సత్యనారాయణ, రమేశ్, ఆత్మలింగం, రవిగౌడ్, పెంటయ్య, నాగరాజ్‌గౌడ్, నరేష్‌గౌడ్, శ్రీధర్, చంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



భిక్కనూరులో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆటో డ్రైవర్లు

మందకృష్ణను విడుదల చేయాలి



దోమకొండ: ప్రభుత్వం ఆరెస్ట్ చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఫిరంగీ రాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు దిగడం అన్యాయమన్నారు. ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు బాల్‌రాజ్, నర్సింలు, పోశయ్య, రాజనర్సు, గంగారాం, రాజు, షాగ బాబు, గంగయ్య, నాగరపు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మల్లేశ్

రామారెడ్డి(ఎల్లారెడ్డి): రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన మల్లేష్‌యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్ నియమించారు. నియామక పత్రంను అందజేశారు. రెడ్డిపేట గ్రామానికి చెందిన మల్లేశ్‌యాదవ్ గతంలో రామారెడ్డి మండల కన్వీనర్‌గా, డిగ్రీ కళాశాల అధ్యక్షుడిగా, సౌత్‌కాంపస్ ఇన్‌చార్జిగా పలు పదవులను చేపట్టారు.క్రీయాశీలకంగా పనిచేస్తుండడంతో రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడిగా నియమించారు.



బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



బీబీపేట: మండలంలోని మాందాపూర్ నుంచి మండల కేంద్రమైన బీబీపేట కు బస్సు సౌకర్యం కల్పించాలని కామారెడ్డి ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్ దినేష్ కుమార్‌కు గురువారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంకన్నగారి నాగరాజ్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, దుర్గాగౌడ్, ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూములివ్వాలి

దోమకొండ: మండలంలోని గొట్టిముక్కుల శివారులో సర్వే నంబర్ 366లో 80 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ ఎంసీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రేఖకు వినతిపత్రం అందించారు. పార్టీ జిల్లా కార్యదర్శి రాజలింగం, గ్రామస్తులు రాజ్‌ఎల్లయ్య, నర్సింలు, ఇస్తార్, మైసవ్వ, ముత్తవ్వతదితరులున్నారు.

నర్సన్నపల్లిలో సావిత్రిబాయిపూలే జయంతి..

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం నర్సన్నపల్లి ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయిపూలే 187 జయంతిని గురువారం సీహెచ్.లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, లింగం, రాజు, సుజాత, వనజ, పద్మావతి, వేద నిరంజని, గంగాగౌడ్ పాల్గొన్నారు.

Zone Guide

రైల్వేస్టేషన్‌లో శ్రమదానం



భిక్కనూరు: మండలంలోని రైల్వేస్టేషన్ గ్రామంలో గ్రామస్తులు, యువకులు గురువారం శ్రమదానం నిర్వహించారు. గ్రామంలోని మురికి కాలువలను శుభ్రం చేసి రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్తచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, యువజన సంఘం నేతలు అరుణ్, సన్ని, శ్రీనాథ్, చిన్న, అనిల్, అరవింద్ ఉన్నారు.

కస్తుర్బా పాఠశాల ప్రారంభ ఏర్పాట్లు పూర్తి



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో శుక్రవారం ప్రారంభం కానున్న కస్తూర్బా పాఠశాల ఏర్పాట్లను నేతలు గురువారం పరిశీలించారు. ఈ ప్రారంభానికి ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ హాజరవుతున్నందున ఆయన రాక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, ఎంఈవో భూపాల్‌రెడ్డి, నేతలు చంద్రకాంత్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తక్కళ్ల రవీందర్, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి కేశ్‌కర్ గిరిధర్ ఉన్నారు.

శివస్వాములకు భిక్ష

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం దేవునిపల్లి శివాలయంలో శివస్వాములకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 41 రోజుల పాటు శివస్వాములకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిత్యన్న దానం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత శివ స్వాములు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇంటర్వ్యూ



మైషకళ
ప్రత్యేకాధికారిణి, కస్తూర్బా విద్యాలయం
అంశం : కస్తూర్బాలో మెనూ

మాచారెడ్డి:

- మాచారెడ్డి కేజీబీవీలో విద్యార్థినులు ఎంత మంది ఉన్నారు?
- మాచారెడ్డి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 198 మంది విద్యార్థులు ఉన్నారు.
- కస్తూర్బాలో సరిపోయేంత ఉపాధ్యాయులు ఉన్నారా?
- కస్తూర్బాలో 6 నుంచి 10వ తరగతి బోధించే ఉపాధ్యాయునులు 8 మంది ఉన్నారు. అందరు సుశిక్షితులు ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నాం.
- 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
- ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థినీలకు ఉదయం 5 నుంచి 7 గంటల వరకు మళ్లీ సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నాం. ప్రతి సబ్జెక్టును ఆ సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయురాలితో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.
- కస్తూర్బాలో మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా?
- ప్రతి మొదటి మూడు, ఐదు ఆదివారాలు చికెన్, రెండు, నాలుగు ఐదువారాలు మటన్, ప్రతి ఆదివారం 6 గంటలకు బూస్ట్ రెండు రోజులు, మరో ఐదు రోజులు రాగిజావా, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చపాతీ, ఆలుకుర్మ, ప్రతిరోజు మధ్యాహ్నం బాగారా రైస్, ఆకుకూరలు, పప్పులు ఇస్తున్నాం.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $= \frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $= \frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $= \frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e.} 2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow2=\frac{3-5}{x-2}\Rightarrow2=\frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Tripl-oblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ
2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు
2) బద్దె పురుగులు 3) వానపాములు
4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్
3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా
3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి
3) ఉపజాతి 4) కుటుంబం

8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్
3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం
2) పుష్ప లక్షణం 3) ఆవాసం
4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం
3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి
3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట
2) మొలస్కా 3) అనెలిడ
4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా
3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758
3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె
3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్
3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ
3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే
4) మాల్ఫిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి
3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి
3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్
3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా
3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. 'మున్‌జెల్లి' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర
3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3

నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.


నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

పింఛన్ కోసం పుట్టెడు కష్టాలు

- దోమకొండలో పోస్టాఫీస్ వద్ద పడిగాపులు
- సిబ్బందితో వాగ్వాదం
- శాంతింపజేసిన ఈవోపీఆర్డీ, సర్పంచ్
- పోలీసుల బందోబస్తు

దోమకొండ(కామారెడ్డి):

పింఛన్ కోసం లబ్ధిదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోస్టాఫీస్ వద్ద పడిగాపులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా రోజూ పోస్టాఫీస్ వద్ద పింఛన్ కోసం తిప్పలు పడుతున్నారు. గురువారం ఉదయం నుంచే ఆసరా పింఛన్, బీడీ పింఛన్‌ల కోసం పెద్ద ఎత్తున మహిళలు పోస్టాఫీస్ వద్ద బారులు తీరారు. కాని మధ్యాహ్నం వరకు సదరు పోస్టాఫీస్ సిబ్బంది అక్కడికి చేరుకోలేదు. సిబ్బంది రాగానే పింఛన్‌దారులంతా వారి తీరుకు నిరసనగా ఆందోళన చేశారు. సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిరోజు డబ్బులు ఇవ్వకుండా పోస్టాఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల పరిషత్ ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ దీకొండ శారదలు అక్కడికి చేరుకున్నారు. పోస్ట్ మాస్టర్ భిక్షపతితో వారు మాట్లాడారు.


దోమకొండ పోస్టాఫీస్ వద్ద ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు

కావాల్సిన వారి ఇళ్లకే వెళ్లి..

పోస్టాఫీస్‌లో పని చేస్తున్న సిబ్బంది మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తమకు కావాల్సిన వారి ఇళ్లకు వెళ్లి డబ్బులు ఇస్తున్నారని ఈ సందర్భంగా మహిళలు వారతో తెలిపారు. వెంటనే అతడిని విధులనుండి తొలగించాలని కోరారు. కాగా పోస్టాఫీస్‌కు డబ్బులు తక్కువగా రావడం వలన పింఛన్‌దారులకు సకాలంలో పింఛన్ ఇవ్వలేకపోతున్నామని పోస్ట్‌మాస్టర్ వారితో తెలిపారు. పింఛన్ దారులు పోస్టాఫీస్ సిబ్బందిని దుర్భాషలాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఇంచార్జి ఈవోపీఆర్‌డీలు ఎంత సముదాయించిన మహిళలు వినకపోవడంతో వారు పోలీస్‌లకు సమాచారం అందించారు. దీంతో పోలీస్‌లు అక్కడికి చేరుకుని సర్దిచెప్పారు. తమకు మూడు నెలల నుంచి పింఛన్ డబ్బులు ఇవ్వలేదని ఈనెల దాటితే తమ డబ్బులు లాప్స్ అయి తమను బ్లాక్ లిస్ట్‌లో పెడతారని పింఛన్‌దారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ఈనెల 8వ తేదీ వరకు ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చూస్తామని జిల్లా అధికారులు స్థానిక అధికారులకు సమాచారం ఇచ్చారు.

96శాతం 'ప్రక్షాళన' పూర్తి

- ఈనెల 17లోగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ
- జిల్లాలో 1,30,000 ఎకరాల అసైన్డ్‌మెంట్ భూములు
- కలెక్టర్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి:

జిల్లాలో 96శాతం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని, ఈనెలా 17లోగా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో 473 రెవెన్యూ గ్రామాల్లో 55 బృందాల చేత రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని 96 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. 4శాతం రెవెన్యూ రికార్డులు బీ కేటగిరి కింద ఉన్నాయని వీటిని ఏ కేటగిరి పనులు పూర్తయిన తర్వాత ప్రారంభిస్తామన్నారు. మ్యానువల్ పహాణీ రికార్డుల పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ఏ కేటగిరికి సంబంధించి 8 లక్షల 72 వేల 297 ఎకరాల భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో క్లియర్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసిల్దార్ అంజయ్య, గిర్దావార్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.


ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

473 గ్రామాల్లో 'ప్రక్షాళన' పూర్తి

లింగంపేట (ఎల్లారెడ్డి): జిల్లాలో 473 గ్రామాల్లో భూరికార్డుల భూప్రక్షాళన కార్యక్రమం పూర్తయినట్లు కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం లింగంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చేపడుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. అలాగే పహాణీల్లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. కామారెడ్డి జిల్లాలోని 22మండలాల్లో 473 గ్రామాల్లో 3,23,000 రైతుల భూముల వివరాలు 1బీ పహానీ, ఎండోమెంట్, సేరాయిన్, అసైన్‌మెంట్ నమోదు చేసినట్లు తెలిపారు. వివాదాస్పద భూములు 370 కేసులు అర్డీవోల పరిధిలో ఉన్నాయన్నారు. జిల్లాలో 1,30,000వేల ఎకరాలు అసైన్‌మెంట్ భూములు ఉన్నాయన్నారు. భూరికార్డుల ప్రక్షాళనలో వీఆర్‌వోలు చేతివాటం ప్రదర్శిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ 10రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 26 నుంచి కొత్త పాసుపుస్తకాలు రైతులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ మోతి సింగ్, వీఆర్‌వోలు సత్యనారాయణ, ధర్మయ్య, సాయిలు, సునీత తదితరులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ స్మైల్'తో పిల్లలకు పునరావాసం



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి క్రైం: తప్పిపోయిన పిల్లలు, బాలకార్మి కులు, రక్షణ కరువైన పిల్లలను గుర్తించి వారికి పున రావాసం కల్పించడమే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ఉద్దేశ్యమని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. కలెక్టరేట్ జనహిత భవన్‌లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంను ఆయాశాఖలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలోను ఈ కార్యక్రమం ద్వారా రక్షించబడిన పిల్లలకు పునరావాసం కల్పించామన్నారు. అనంతరం ఎస్పీ శ్వేత మాట్లాడుతూ ఇలాంటి పిల్లల ఎదుగుదలకు శాశ్వత కౌన్సిల్‌ను నియమించి వారి మానసిక స్థితిని స్థిరపర్చడం, పునరావాసం కల్పించడం కోసం కౌన్సిలింగ్ ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఆర్గనైజర్ బంగారు నవనీత, ఐసీడీఎస్ పీడీ రాధమ్మ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దాస్‌ఎల్లం, గంగాధర్, నబీ, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ రైతులకు రూ.299 కోట్లు చెల్లింపు


విలేకరులతో మాట్లాడుతున్న జేసీ సత్తయ్య

బాన్సువాడ: ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 188 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.299 కోట్లు రైతులకు చెల్లించామని జేసీ సత్తయ్య తెలిపారు. గురువారం ఆయన బాన్సువాడలోని ఆర్డీఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొందరు రైతుల అకౌంట్ నెంబర్లు అప్‌డేట్ కాని వారికి డబ్బులు రాలేదన్నారు. త్వరలో 5కంది కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. జిల్లాలో 96శాతం భూ ప్రక్షాళన పూర్తయిందని, 4 శాతం భూముల్లో వివాదాలు ఉండడంతో అవి అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. 37,737 సర్వే నెంబర్లకు సంబంధించి కోర్టు కేసుల్లో ఉన్నాయని తెలిపారు. 2,19,711 సర్వే నెంబర్లలో కంప్యూటర్లలో నిక్షిప్తం చేశామని అన్నారు. జిల్లాలో వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన 1383 సంస్థలు ఉండగా, అందులో 1090 ఎకరాల భూములు ఉన్నాయని, వాటిలో 795 ఎకరాల భూమి కబ్జాలో లేదని అన్నారు. సమావేశంలో ఆర్డీఓ రాజేశ్వర్ పాల్గొన్నారు.

దాదాపుగా ప్రక్షాళన పూర్తి..

బీర్కూర్(బాన్సువాడ): జిల్లాలో 96శాతం భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని కామారెడ్డి జేసీ సత్తయ్య పేర్కొన్నారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలో భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. 1బీ పహాణీల తప్పొప్పులపై ప్రస్తుతం సవరణలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 400ఖాళీ ప్రభుత్వ స్థలాలను గుర్తించామని అక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని జేసీ సత్తయ్య మండల కేంద్రంలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టానాయక్, ప్రిన్సిపాల్ వసంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ తొందరగా చేయాలి..

గాంధారి(ఎల్లారెడ్డి): రెవెన్యూ రికార్డుల ఆన్‌లైన్ పనులను తొందరగా పూర్తి చేయాలని కామారెడ్డి జేసీ సత్తయ్య ఆదేశించారు. గురువారం ఆయన మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ రికార్డులు, పహాణీల చేతిరాత ప్రక్రియ కొనసాగుతున్న శిబిరాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డుల ఆన్‌లైన్ ప్రక్రియను వీలైనంత తొందరగా పూర్తి చేయడానికి రాత్రి 2.0 గంటల వరకు సిబ్బంది శిబిరంలోనే ఉంటూ పహాణీలు రాస్తున్నారని అన్నారు.

కోటలో రాంచరణ్ పూజలు


గడికోటలో పూజ అనంతరం కోట సిబ్బందితో హీరో రాంచరణ్

దోమకొండ: దోమకొండ కోటలోని మహదేవుని ఆలయంలో గురువారం ప్రముఖ హీరో రాంచరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కోట ట్రస్టు ప్రతినిధులు మనోజ్, లచ్చిరెడ్డి తెలిపారు. సాయంత్రం ఆలయానికి వచ్చిన రాంచరణ్ మహదేవుని ఆలయంలో ప్రత్యేకంగా గంటపాటు పూజలు చేశారు. తాను కొత్తగా చేస్తున్న సినిమా విజయవంతం కావాలని కోరుతూ ఆయన పూజలు చేసినట్లు వారు పేర్కొన్నారు. రాంచరణ్‌తేజ గడికోటలోకి వచ్చిన సమయంలో కోట ఇరువైపులా ద్వారాలను మూసి ఉంచారు. ఎవరిని లోపలికా రాకుండా సెక్యూరిటీ కోటకు ఇరువైపులా ద్వారాలను మూసి ఉంచి కాపలా ఉన్నారు. కోటలో అర్చరీ నేర్చుకునే విలువిద్య క్రీడాకారులు చాలా సేపు బయట ఉండిపోయారు. ప్రముఖ సినీహీరో కాబట్టి అభిమానులను లోపలికి అనుమతించేలా చూడాలని ఈసందర్భంగా గ్రామస్థులు కోరారు.




జుక్కల్: రూర్బన్ మిషన్ పథకంలో భాగంగా మండలకేంద్రంలో నిర్మిస్తున్న ప్రయాణ ప్రాంగణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూడు నెలల క్రితం పనులను ప్రారంభించారు. అధికారుల పర్యవేక్షణ లేనందున కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నాడు.

ఎన్నాళ్లీ 'నడక' యాతన?

- రోడ్లు తవ్వి చోద్యం చూస్తున్న గుత్తేదారులు
- నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా పురోగతి కరువు
- స్పందించని అధికారులు

జుక్కల్:

అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల అలసత్వం వాహనదారులకు శాపంగా మారింది. రహదారుల మరమ్మత్తుల పేరిట గుత్తేదారుల ఆగడాలకు అడ్డులేకుండా పోతోంది. జుక్కల్ మండలంలోని ప్రధాన రహదారులతో సహా మారుమూల గ్రామాల రోడ్ల మరమ్మతు పనులను ప్రారంభించారు. ప్రతి రోజు వేల సంఖ్యలో వాహనాలు తిరిగే రహదారులపై గుత్తేదారులు మరమ్మతుల కోసం చేపడుతున్నట్లు తవ్వకాలు సంవత్సరాల కొద్దీ రహదారుల పనుల్లో కనీస పురోగతి లేక పోవడంతో వాహనదారులు నరకాన్ని అనుభవిస్తున్నారు. కనీసం పాత రోడ్డుపై తక్కువగా ఉన్న గుంతలతో వాహనాలు సక్రమంగా నడిచేవని పూర్తిగా కంక ర వేయడంతో వాహనాలు నడవని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారుల మరమ్మతు ప్రారంభించే గుత్తేదారులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. పనులు త్వరగా ప్రారంభించాలని సూచించక పోవడం వాహనదారులకు శాపంగా మారింది.



తవ్వి వదిలేసిన పెద్ద గుల్లా డబుల్‌లైన్ రోడ్డు



కంకర వేసి నిలిపివేసిన సోపూర్ డబుల్‌లైన్ రహదారి



నిలిపివేసిన జుక్కల్ చౌరస్తా రహదారి

డబుల్‌లైన్ పూర్తయ్యేదెప్పుడో?

జుక్కల్ మండలానికి రెండు సంవత్సరాల క్రితం డబుల్‌లైన్ రహదారులు మంజూరయ్యాయి. జుక్కల్ చౌరస్తా నుంచి జుక్కల్ మండల కేంద్రం వరకు డబుల్‌లైన్ రహదారి మంజూరైంది. రెండు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభించి సంవత్సర కాలంగా ఇరువైపులా రహదారి తవ్వకాలు చేపట్టారు. మొరం వేసి ఆరు నెలలు కావస్తున్నా కంకర బీటీ వేయడం లేదు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. జుక్కల్ మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కావడం జుక్కల్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి గుంతల మయంగా మారి రోడ్డు కావడంతో పెద్ద వాహనాల వెనుక చిన్న వాహనాలు వెళితే దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జుక్కల్ మండలం పెద్ద ఏడ్గి నుంచి సరిహద్దులో ఉన్న గుల్లా గ్రామం వరకు డబుల్‌లైన్ రహదారికి ఇరువైపులా తవ్వకాలు చేపట్టారు. రహదారిపై మొరం వెయ్యకుండా పక్కనే ఉన్న నల్లమట్టి రహదారిపై వెయ్యడంతో వర్షాలు కురిసిన ప్రతీ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. వాహనాలు రహదారిపై బురదలో కూరుకుపోవడం రహదారి బురదమయంగా మారింది. జుక్కల్ మండలం ఖండేబల్లూర్ నుంచి సోపూర్ వరకు డబుల్‌లైన్ రహదారి పనులు సాగుతున్నాయి. డబుల్‌లైన్ కోసం తవ్వకాలు చేపడుతున్నారు. రహదారుల మరమ్మతు పేరిట సంవత్సరాల కొద్ది మంచి రోడ్లను తవ్వి పనులు నిలిపివేయ్యడం, పనుల్లో పురోగతి లేక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు త్వరగతిని పూర్తయ్యేలా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు అందిస్తాం

జుక్కల్ మండలంలో కొనసాగుతున్న డబుల్‌లైన్ రహదారులు పనులు వర్షాలు కురియడంతో నిలిచిపోయాయి. పనుల్లో పురోగతి లేని గుతేదారులకు నోటీసులు అందించి పనులు త్వరగతిన సాగేలా చర్యలు తీసుకుంటాం. – కిషన్, ఆర్‌అండ్‌బీ డీఈ

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న సర్టిఫికెట్ల పరిశీలన

బాన్సువాడ: ఐసీడీఎస్ బాన్సువాడ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతోంది. సీడీపీవో అనురాధ మూడు రోజులుగా దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. అంగన్‌వాడీ పోస్టులు బీర్కూర్–3లో ఒకటి, మైలారంలో ఒకటి, కోమలంచ, పెద్దగుండు తాండాల్లో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. వీటి కోసం 66 దరఖాస్తులు వచ్చాయి. మినీ అంగన్‌వాడి పోస్టుల్లో చిన్న కొడప్‌గల్, కిష్టాపూర్ తాండా, వీరాపూర్ దుబ్బలలో ఒక్కొక్క పోస్టు ఉండగా, 18 దరఖాస్తులు వచ్చాయి. 8 ఆయా పోస్టులకు 37 దరఖాస్తులు వచ్చాయి. అన్ని పోస్టులకు స్థానికులై ఉండి, పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత అర్హులైన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలో కలెక్టర్ అధ్యక్షతన ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తారని తెలిపారు.



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న సీడీపీవో

పశువులకు టీకాలు వేయించాలి

మద్నూర్: పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఎంపీపీ గోదావరి పటేల్ కోరారు. గురువారం లింబుర్‌లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశువులకు వ్యాధులు రాకుండా గాలికుంటు టీకాలు వేస్తున్నామని పశువైద్యాధికారి వీనిత్ తెలిపారు. అన్ని గ్రామాల్లో పశువైద్య శిబిరం కోనసాగుతుందని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8వ తేదీ వరకు రెండు పశువైద్య టీంలు శిబిరాలను కోనసాగిస్తామని ఈ అవకశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

నిజాంసాగర్: పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నిజాంసాగర్ నీటి సంఘం అధ్యక్షుడు గడ్డం గంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్నభోజనం పకడ్బందిగా అమలు అయ్యేలా ఎస్ఎంసీలు పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల విద్యాబోధన, సమయపాలనపై ఎస్ఎంసీ చైర్మన్లు దృష్టి సారించాలన్నారు. సమావేశంలో ఎంఈవో బలిరాంరాథోడ్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అమర్‌సింగ్, వెంకటేశం, రత్నాకర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, కస్తూర్బాగాంధి ప్రిన్సిపాల్ సరోజన ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎమ్‌సీల చైర్మన్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గడ్డం గంగారెడ్డి

వాహనాల తనిఖీ

మద్నూర్: వాహనదారులు లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని ఎస్సై మహమ్మద్ సాజిద్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించి హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపకుడదని ఆయన వాహనదారులకు సూచించారు.

విద్యార్థికి నివాళి

బాన్సువాడ టౌన్: రేణుక వోకేషనల్ కళాశాలకు చెందిన సందీప్ అనే విద్యార్థి మృతికి గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సందీప్ చిత్ర పటం ముందు రెండు నిమిషాల మౌనం పాటించారు. బీజేవైఎం పట్టణ అధ్యక్షులు రాజు సింగ్ మాట్లాడుతూ విహార యాత్రకు వెళ్లిన సందీప్ కరంట్ షాక్‌తో మృతి చెందారని అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రీటుసింగ్, రాము, ప్రవీణ్‌గౌడ్, శ్యాం, సందీప్, గాంధీ, సాయికిరణ్, భగవాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఎన్నికలను అడ్డుకుంటాం

మద్నూర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఎమ్మెల్యే హన్మంత్ సింధేహామీ ఇవ్వకుంటే మద్నూర్‌లో 11న నిర్వహించే ఎంపీటీసీ–2 ఎన్నికలను అడ్డుకుంటామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ మండలంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థుల చదువు ఆగిపోతున్నాయని అన్నారు. బీసీవీఎస్ మండల కన్వీనర్ సక్రల్లావార్ నరేశ్, ఎబీవీపీ కనీ్వనర్ సాహెబ్‌రావ్, ఎస్ఎఫ్ఐ కన్వీనర్ బాలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను వినియోగించాలి

నిజాంసాగర్:

సంపూర్ణ పారిశుధ్యానికి వ్యక్తిగత మరుగుదొడ్లు దొహదపడుతాయని, వాటిని వినియోగించకుండా వృథా చేయవద్దని గ్రామ సభల్లో తీర్మానం చేశారు. గురువారం మండలంలోని తున్కిపల్లి, వడ్డేపల్లి గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్థులు పలు తీర్మానాలు చేశారు. ఇంటింటా నిర్మించిన మరుగుదొడ్లను తప్పని సరిగా ఉప యోగించాలన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జనలు చేసే వారికి జరిమానాలు విదించాలన్నారు. మరుగుదొడ్లు లేని కుటుంబాల వారు వాటి నిర్మాణానికి ముందుకు వస్తే ప్రభుత్వ పరంగా కట్టి స్తామని చెప్పారు. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు పుప్పాల లచ్చవ్వ, గోడాల రేఖ, ఎంపీటీసీ సభ్యులు లింగాల వసంత నాయకులు గోడాల రాము, పుప్పాల విఠల్, లింగాల రాంచెందర్ పంచాయతీల కార్యదర్శులు రఘుపతిరెడ్డి, క్యాకప్ప, అంగన్‌వాడీల టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



తున్కిపల్లిలో గ్రామసభ దృశ్యం

నస్రుల్లాబాద్: నాచుపల్లి గ్రామంలో గ్రామసభ జరుగ లేదు. గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వలేకుండా గ్రామసభ నిర్వహించాలను కున్న సర్పంచ్ మధ్యాహ్నం 12 గంటలకు వరకు రాక పోవడంతో వాయిదా వేసినట్లు కార్యదర్శి సునిత ప్రకటించారు. నిర్వహించాల్సిన సభకు అంగన్వాడి టీచర్లు, ఏఎన్‌ఎం స్రవంతి, ఆశ కార్యకర్త మాత్రమే వచ్చారు. సమాచారం ఇవ్వని కారణంగా ఎవ్వరు రాలేదు. సభను 6 వ తేదికి వాయిదా వేసినట్లు ప్రకటించారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



మద్నూర్: సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోని సమాజహితం కోసం పాటుపడాలని గిరిజన విద్యార్థి జేఏసీ మండల కన్వీనర్ జైత్‌రాం రాథోడ్ అన్నారు. పెద్ద ఎక్లార గేటు వద్ద గల బాలికల గురుకుల పాఠశాలలో గురువారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రిన్స్‌పాల్ ఉమాదేవి, ఉపాధ్యాయులు నగేశ్, అంభిక, సంజన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వైఫై కిట్ల అందజేత

బిచ్కుంద: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు గురువారం ఎంపీపీ లలిత అశోక్ పటేల్ చేతుల మీదుగా ఇంటర్‌నెట్ జీయో వైఫై కిట్‌ను ప్రధానొపాధ్యాయులకు అందించారు. ఈసందర్భంగా ఎంఈవో బాబురావు మాట్లాడుతూ వైఫైతో నెట్ అనుసంధానం చేసుకొని పాఠశాలలో ఇంటర్‌నెట్ సేవలు సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. 13 పాఠశాలలకు వైఫై కిట్‌లు ఇవ్వడం జరగిందన్నారు. ప్రధానొపాధ్యాయులు నిర్లక్ష్యం వహించకుండా నెట్ సేవలు సద్వినియోగం చేసుకొని పూర్తి డాటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజుల్లా సర్పంచ్ అశోక్ పటేల్, ప్రధానొపాధ్యాయులు పాల్గొన్నారు.

దిగుబడి పెరిగేలా చూడాలి



నస్రుల్లాబాద్: పలు గ్రామాలలో వరి నాట్లను జిల్లా వ్యవసాయాధికారి నాగేంద్రయ్య పరిశీలన చేశారు. ప్రతి ఏఈవోలు తమ పరిధిలోని క్లష్టర్‌లో గల రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఏవో నరేంద్ర, ఏఈవో భాను ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బీర్కూర్: మండల విద్యావనరుల కేంద్రంలో గురురవారం మండల ఇంచార్జి విద్యాధికారి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులతో కలిసి తపస్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆర్య 2018 క్యాలెండర్, గోడప్రతులు ఆవిష్కరించారు. తపస్ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు మంజూల, మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, శంకరయ్య, సాయిబాబ, సాయిక్రిష్ణ, నాగరాజు, మల్లికార్జున్, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండల టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు, ఎంఈవో దేవీసింగ్ టీఎస్‌యూటీఎఫ్ క్యాలండర్లు ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సాయిలు, పిట్లం మండల అధ్యక్షుడు వై.గోపాల్, ప్రధాన కార్యదర్శి బి.బస్వయ్య సభ్యులు, సభ్యులు టి.సుధాకర్,ఎం గోపాల్, బి.రమేష్, ఎల్ శంకర్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు..

బిచ్కుంద: మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో యువజన వారోత్సవాల సందర్భంగా గురువారం జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఏబీవీపీ నాయకుడు విష్ణు మాట్లాడుతూ మహనీయులు జయంతిని పురస్కరించుకొని ఏటా యువజన వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రిన్సిపాల్ రవి కుమార్, ఏబీవీపీ నాయకులు బాల్‌రాజ, వెంకట్, కిరణ్, ఫెరోజ్, సంగీత పాల్గొన్నారు.

విడుదల చేయాలి..

మద్నూర్: అరెస్ట్ చేసిన ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణ మాదిగ, నాయకులకు విడుదల చేయాలని లేనిచో ఉద్యమాలు చేస్తామని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంచార్జీ కర్రెవార్ బాలు అన్నారు. మండల కేంద్రంలో జాతీయ రహదారిపై గురువారం ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేపట్టారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధకార ప్రతినిధి విజయ్ మందల, మండల అద్యక్షుడు మారుతి, నాయకులు సాయిలు పాల్గొన్నారు.

వెండితెర

బాన్సువాడ

ఎంసీప : మహేశ్వరి

2కంట్రీస్ : వెంకటేశ్వర

11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)

జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)

11.15, 2.15, 6.15, 9.15

వెల్‌నెస్ సెంటర్ తనిఖీ

నస్రుల్లాబాద్: నెమ్లీలో గల వెల్‌నెస్ సెంటర్‌ను జిల్లా సంయుక్త అధికారి సత్తయ్య అకస్మికంగా తనిఖీ చేశారు. సమయ పాలన పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. గర్భిణీలు డెలివరీకి మాత్రమే బాన్సువాడ ఆసుపత్రికి వెళ్లాలి అప్పటి వరకు వారికి అవసరమగు పూర్తి స్థాయి చికిత్సను అందించాలని సూచించారు. అనంతరం ఆర్డీవో, సంయుక్త కలెక్టర్ బిపి చూయించుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్ , ఏఎన్‌ఎం స్రవంతి , సుశీల , ఆశ వర్కర్ సురేఖ ఉన్నారు.

ఫిజియోథెరపీ వైద్య పరీక్షలు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని భవిత భవనంలో గురువారం వికలాంగులైన 8 మంది చిన్నారులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. పుట్టుకతో అంగవైకల్యం కల్గిన వారు ఫిజియోథెరపి చేయించుకుంటే ప్రయోజనం ఉంటుందని ఫిజియోథెరపిస్టు అర్చన సూచించారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శివ స్వాముల దీక్షలు ప్రారంభం



బిచ్కుంద: శివ స్వాముల మాలాధారణ దీక్షలు ప్రారంభమయ్యాయని, భక్తులు మాలాధారణ వేసుకోవచ్చని శివ గురుస్వామి శెల్పల్లి సంజీవ్ తెలిపారు. ఖద్గాం మహారాజ్ మల్లికార్జునప్ప స్వామి చేతుల మీదుగా భక్తులు గురువారం దీక్ష మాలాధారణ వేసుకున్నారని 41 రోజుల పాటు దీక్ష చేపట్టి శ్రీశైలం దేవాలయంలో జ్యోతిర్లింగం దర్శించుకొని దీక్షలను విరమించడం జరుగుతుందని గురుస్వామి తెలిపారు. నిత్యం శివాలయంలో పూజలు, అన్నదానం నిర్వహిస్తామని భక్తులు పాల్గొనాలని కోరారు.

Zone Guide

నేడు 'రూర్బన్'పై కలెక్టర్ సమీక్ష

జుక్కల్: మండల కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌తో శుక్రవారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఏంపీడీఓ నాగేష్ పేర్కొన్నారు. మండలం రూర్బన్ పథకంలో ఎంపిక కావడంతో రూర్బన్‌లో మంజూరైన నిధులు పనుల పురోగతిపై సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు సకాలంలో సమీక్షకు హాజరు కావాలని కోరారు.

అయ్యప్ప స్వాముల రాస్తారోకో



పిట్లం: అయ్యప్ప స్వామిపై చేయి వేసినందుకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, అయ్యప్ప స్వాములు ధర్నా చేశారు. వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ మాట్లాడుతూ నసుర్లబాద్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అజ్మత్ ఒక కన్నె స్వామిపై చేయిచేసుకున్నారని, ఆ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి అని అన్నారు. అనంతరం తహసీల్దార్ కొదండ రాంరెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండల అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆత్మీయ కలయిక

బాన్సువాడ టౌన్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ బాన్సువాడలో ఈనెల 2న నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక సంబరాలకు సహకరించిన హెచ్‌ఎంలకు ధన్యవాదాలని అన్నారు. ఆయన మండలంలోని 35 పాఠశాలలను సందర్శించి హెచ్‌ఎంలకు అభినందనలు తెలిపారు.

ఇంటర్వ్యూ

రవిరాజా

వైద్యాధికారి, జుక్కల్

అంశం : వైద్య సేవలు



జుక్కల్:

- ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సేవలు అందిస్తున్నారు?
- ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్ని విధాలా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఆసుపత్రిలో 24 గంటలు ఇద్దరు స్టాఫ్ నర్సులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఉదయం 9గంటల నుంచి 4గంటల వరకు వైద్యాధికారిగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నా.
- అమ్మ ఒడి పథకం వివరాలు?
- గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గర్భిణులకు అమ్మఒడి పథకం వరం. గర్భందాల్చిన నుంచి బిడ్డ జన్మించే వరకు ఈ పథకం వినియోగించుకోవచ్చు. గర్భిణులకు ప్రతి మంగళవారం ఆసుపత్రిలో అన్ని విధాలా పరీక్షలు, వైద్య సేవలు అందిస్తున్నాం.
- కెసిఆర్ కిట్ అందిస్తున్నారా?
- అమ్మ ఒడి పథకానికి అర్హులైన లబ్ధిదారులకు కేసీఆర్ కిట్‌లను అందజేస్తున్నాం. ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగితే కేసీఆర్ కిట్ అందజేస్తాం.
- గ్రామాలలో వైద్య సేవలు ఏలా అందిస్తున్నారు?
- గ్రామ ఆరోగ్య కార్యకర్తలతో గ్రామంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం. వాంతులు విరేచనాలు ఉంటే ముందు గ్రామ ఆరోగ్య కార్యకర్తకు సమాచారం అందిస్తే గ్రామంలోనే చికిత్స చేపడతాం. గర్భిణులకు, చిన్న పిల్లలకు ప్రతీ బుధవారం, శనివారం టీకాలు ఇస్తున్నాం.



లింగంపేట: మండల కేంద్రంలోని 1వ వార్డులో ఇళ్ల నుంచి వచ్చిన మురికినీరు రోడ్డు పక్కన నిల్వ ఉండడంతో పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తోంది. మురికి నీటిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దోమలు వృద్ధి చెందుతున్నాయి. చుట్టుపక్కల వారు రోగాల బారిన పడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఎక్కడ?

ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి: గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెల ఏర్పాటు విషయంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయంతో పాటు గృహాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేస్తుంది. కానీ వాటిని పద్ధతి ప్రకారం ఏర్పాటు చేయడంలో విద్యుత్ అధికారులు విఫలమవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నయానే ఆరోపలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లోని గృహాలతో పాటుగా పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





ఎల్లారెడ్డి రూరల్: పాఠశాల పక్కన ట్రాన్స్‌ఫార్మర్, గురుకుల పాఠశాల ఆవరణలో..



రామారెడ్డిలో కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్



రామారెడ్డి మండలం గిద్దలో..



ఎల్లారెడ్డి రూరల్: చర్చి కాంప్లెక్స్ ముందు..

న్యూస్ బాక్స్

17లోగా పాఠశాలను షిఫ్ట్ చేయండి



గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ఎల్లారెడ్డి: ఈనెల 17లోగా మైనారిటీ గురుకుల పాఠశాలను, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలోని పాత భవణంలోకి షిఫ్ట్ చేయాలని కలెక్టర్ సత్యనారాయణ మైనార్టి గురుకుల ప్రిన్సిపాల్ ప్రభులింగంను ఆదేశించారు. గురువారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల పాత భవణాన్ని కలెక్టర్ పరిశీలించారు. లింగారెడ్డిపేట శివారులో అద్దె భవణంలో కొనసాగుతున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలను మైనార్టీ భవణంలోకి మార్చాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాధర్, ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసిల్దార్ అంజయ్య, సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కృతమూర్తి, పీఆర్ ఏఈ సతీష్, ఎంపీటీసీ శేకావత్, రాజశేఖర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విద్యాసాగర్, టీఆర్ఎస్ నాయకులు గఫార్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నాగిరెడ్డిపేట: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల ఏర్పాటు కోసం రూ.65 లక్షలు కేటాయించినందుకు కృతజ్ఞతగా నాగిరెడ్డిపేట సర్పంచ్ విఠల్‌రెడ్డి గురువారం ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిని సన్మానించారు. నాగిరెడ్డిపేట పరిధిలో సీసీ రోడ్ల ఏర్పాటు కోసం మరో రూ.50లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి నాగిరెడ్డిపేట గ్రామానికి బీటీ రోడ్డును రెన్యువల్ చేయించాలని కోరారు. జెడ్పీటీసీ నారాయణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్ రెడ్డి, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ ఎంపీపీ మధుకర్ తదితరులున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పనులు వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సాయాగౌడ్



లింగంపేట: బాణాపూర్‌లో..

లింగంపేట: బాణాపూర్, సజ్జన్‌పల్లి గ్రామాల్లో గురువారం ఏపీడీ శ్రీనివాస్ మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.మరుగుదొడ్లు ప్రారంభించని వారి ఇంటింటికి వెళ్లి వెంటనే ప్రారంభించాలని అవగాహన కల్పించారు. 3 రోజుల్లో గ్రామంలో 100 శాతం నిర్మాణాలు పూర్తికావాలని సూచించారు. సజ్జన్‌పల్లి శివారులో ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులను పరిశీలించారు. ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఈవోపీఆర్డీ వెంకటేశం, ఏపీవో రజని, రాము, ఎఫ్ఏలు శివరాం, కాళిదాస్, దుర్గాగౌడ్, పవన్ పాల్గొన్నారు.

గాంధారి: రాంపూర్‌గడ్డ తండా, గండివేట్ గ్రామాల్లో గురువారం పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కలిపించినట్లు ఎంపీడీవో సాయాగౌడ్ తెలిపారు. గండివేట్ గ్రామానికి 228 మరుగుదొడ్లు మంజూరు కాగా అందులో 127 మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తి కాగా 101 మరుగుదొడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రాంపూర్‌గడ్డ తండాలో 100 మరుగుదొడ్లు మంజూరు కాగ కేవలం 10 మరుగుదొడ్లు పూర్తయ్యాయని, 60 నిర్మాణ దశలో ఉండగా 30 మరుగుదొడ్లు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఏపీవో నరేందర్ ఉన్నారు.

వరి నారుకు జింక్ లోపం

ఎల్లారెడ్డిరూరల్: జింకు లోపం వలన వరి నారుకు తెగులు ఆశిస్తున్నదని ఏవో సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం కళ్యాణి, లింగారెడ్డిపేట, తిమ్మారెడ్డి తదితర గ్రామాలలో నారు మడులను ఏవో పరిశీలించారు. తెగులు నివారణకు జింకు సల్ఫేట్ 50 గ్రాములు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఏఈవో రాజాగౌడ్, రైతులు సాయిలు. పోచయ్య ఉన్నారు.

పశువైద్య శిబిరం

తాడ్వాయి: దేమికలాన్ గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పశువులకు గాలికుంటు నిరోదక టీకాలను వేశారు. టీకాలు, చూడి పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది అహల్య, సంజీవులు, గోపాలమిత్రలు మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్డు బాగు చేయాలి



లింగంపేట: మండల కేంద్రంలో బస్టాండు నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. వేసిన సంవత్సరానికే కంకర తేలింది. ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి సీసీ రోడ్డు బాగుచేయాలి.

- శ్రావణ్, లింగంపేట

మురికి కాల్వలు నిర్మించండి



బాణాపూర్ తండాలో మురికి కాల్వలు, సీసీ రోడ్లు లేక తండా వాసులు ఇబ్బందులు ఎదుర్కొటున్నాం. వర్షాలు కురిస్తే మురికి నీరు ఇళ్లలోకి ప్రవేసిస్తుంది. సీసీ రోడ్లు, మురికి కాల్వలు నిర్మించి సమస్య పరిష్కరించాలి. తండాలో తాగునీటి ఇబ్బంది ఉంది. తాగునీటికి బోరుబావులు తవ్వించాలి.

- పీర్‌సింగ్, బాణాపూర్ తండా



మన ఎల్లారెడ్డి

సాక్షి కామారెడ్డి

శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: హలో
11.00, 2.00, 6.00, 9.00

ఇంటిపన్ను వసూలు చేయాలి



వెల్లుట్లలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి



లింగంపేట గ్రామసభలో గ్రామస్తులు

ఎల్లారెడ్డిరూరల్: గ్రామాలలో వందశాతం ఇంటిపన్నులు వసూలు చేయాలని గ్రామ సభలో తీర్మానించారు. గురువారం మండలంలోని లక్ష్మాపూర్, వెల్లుట్ల గ్రామాలలో గ్రామ సభలను ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాలలో వందశాతం ఇంటిపన్నులు వసూలు చేసి ఆదర్శంగా నిలవాలని అన్నారు. గ్రామంలో వందశాతం వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందని, ప్రతి ఒక్కరు వ్యక్తి గత మరుగుదొడ్లను వినియోగించాలని, ఎవరు కూడా బహిరంగ మల విసర్జన చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బాలరాజు, సాయిలు, ఎంపీటీసీ రవీందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి అనిత, గ్రామస్తులు ఉన్నారు.

గ్రామ సభలో తీర్మానాలు

లింగంపేట: జల్దిపల్లి, లింగంపేట గ్రామాల్లో గురువారం సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా గ్రామాల్లో మురికి కాల్వల పూడికతీత, సీసీ రోడ్లు, పన్నుల వసూలు, నిర్మాణాలకు ఇస్తున్న అనుమతులు, అక్రమ నిర్మాణాలపై, నూతన భవనాల నిర్మాణం తదితర అంశాలపై సభల్లో చర్చించి తీర్మాణాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు అఫ్రోజ్, నర్వ జయమ్మ, పర్వయ్య, వెంకటేశం, శివ్వయ్య, షానూర్, సాయిలు, మోహన్, గోపీగౌడ్, నరహరి, పోశెట్టి, అంజయ్య, నారాయణ, కార్యదర్శులు రమేశ్, శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




సదాశివనగర్: మాట్లాడుతున్న కార్యదర్శి రాజేశ్వర్ రావు

మురికి కాలువలు నిర్మించాలి

సదాశివనగర్: ధర్మారావ్‌పేట్, జనగాం గ్రామాల్లో గురువారం గ్రామసభలు జరిగాయి. ధర్మారావ్‌పేట్‌లో జరిగిన గ్రామ సభలో గ్రామంలో అవసరం ఉన్న చోట మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. సర్పంచ్‌లు వాణీబాయి విద్యాధర్‌రావ్, జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్‌లు రవీందర్ రెడ్డి, బల్వంత్‌రావ్, ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్, వీడీసీ చైర్మన్ రెడ్డిగారి రవీందర్ రెడ్డి, కార్యదర్శులు రాజేశ్వర్ రావ్, పద్మ, ఐకేపీ సీసీ ఆంజనేయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపిక



తాడ్వాయి: ఎండ్రియాల్ గ్రామానికి చెందిన ఎండీ సనా అనే విద్యార్థిని సీనియర్ విభాగంలో కబడ్డీలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పంబల్ల బాలయ్య తెలిపారు. ఇటీవల వరంగ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ఆడి ప్రతిభను కనబర్చిందన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీలలో ఆడుతుందన్నారు.

సమయపాలన పాటించాలి

సదాశివనగర్: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో యోసెఫ్ సూచించారు. గురువారం ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందిగా అమలు చేయాలని సూచించారు. టెన్త్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, సుధాకర్, అశోక్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నాగిరెడ్డిపేట: కన్నారెడ్డి గ్రామానికి చెందిన మాటూరి ప్రవీణ్‌కుమార్ అనే రైతు ఇటీవల కరంట్ షాక్‌తో మృతి చెందాడు. గురువారం మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఒడ్డెపల్లి సుభాష్ రెడ్డి పరామర్శించి మృతుడి భార్య లావణ్య, తల్లి రాణమ్మలకు రూ5వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ కాస్మోటిక్ కిట్ల పంపిణీ

ఎల్లారెడ్డి: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ నక్క గంగాధర్ కేసీఆర్ కాస్మోటిక్ కిట్లను పంపిణీ చేశారు. గురువారం మైనార్టీ గురుకుల పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీపీ విద్యార్థులకు కేసీఆర్ కాస్మోటిక్ కిట్లను అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు 15 రకాల వస్తువులతో కూడిన కిట్‌ను అందిస్తున్నదని అన్నారు. ప్రతి మూడు నెలలకొకమారు కిట్లను అందిచండం జరుగుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రభులింగం. ఎంపీటీసీ శేకావత్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ గంగాధర్

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎల్లారెడ్డి: గాంధారిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డికి ఏబీవీపీ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గాంధారిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఏబీవీపీ నాయకులు సుమన్, మహేష్, శ్రీకాంత్ ఉన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం



తాడ్వాయి: మండల కేంద్రంలో గురువారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించాశారు. సావిత్రిబాయి పులే జయంతిలో భాగంగా కమల, అరుణ, సరిత, స్వరూప రాణిలను సన్మానం చేశారు. ఎంఈవో రామ స్వామి, ఉపాధ్యాయులు సాయిలు, స్వామి, నర్సయ్య, భస్వరాజు, సంగమేశ్వర్, సుజాత,సంగారెడ్డి, రమేష్, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు దీపం సిలిండర్ల పంపిణీ

సదాశివనగర్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం దీపం పథకం కింద మంజూరైన సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుడు సల్ల శ్రీనివాస్ తెలిపారు. పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి రానున్నట్లు పేర్కొన్నారు.

నేడు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడి రాక

సదాశివనగర్: భూంపల్లి గ్రామానికి శుక్రవారం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజన్న రానున్నట్లు ఆ సంఘం మండలాధ్యక్షుడు సంగెం కాశీనాథ్ తెలిపారు. మున్నూరుకాపు సంఘం వద్ద జెండావిష్కరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

లాభాల బాటలో పాల కేంద్రం

తాడ్వాయి: కరడ్‌పల్లి పాల కేంద్రం లాభాల బాటలో నడుస్తోందని పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఉత్పత్తి దారుల సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. రూ.5లక్షల 50 వేలు నిల్వ ఉన్నాయన్నారు.కిష్టారెడ్డి, అధ్యక్షుడు నారాయణ రెడ్డి, సూర్య కాంత్‌రెడ్డి, గంగాధర్, సంజీవరెడ్డి, గంగారెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

లింగంపేట: కొండాపూర్ గ్రామానికి చెందిన నీరడి దత్తుకు చెందిన ద్విచక్ర వాహనం బుధవారం రాత్రి దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. ద్విచక్ర వాహన ఇంటి ముందు ఉంచగా రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పల్సర్ వాహనం రూ.70 వేల విలువ ఉంటుందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

ఇంటర్వ్యూ

రమేశ్, కార్యదర్శి, లింగంపేట



అంశం : అభివృద్ధి పనులు

లింగంపేట:

- సీసీ రోడ్లకు ఎన్ని నిధులు మంజూరయ్యాయి?
- లింగంపేట గ్రామానికి ఎమ్మెల్యే నిధులు రూ.60 లక్షలు, ఎంపీ నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలు మంజూరయ్యాయి.
- పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?
- ప్రస్తుతం గ్రామంలోని వీధుల్లో సర్వే నిర్వహిస్తున్నాం ఎక్కడ ఎన్ని డబ్బులు పెట్టాలో అంచనా వేస్తున్నాం. వారం రోజుల్లో పనులు ఈ నెలాకరు వరకు పనులు ప్రారంభిస్తాం.
- నూతన గ్రామ పంచాయతీకి నిధులు మంజూరయ్యాయా. పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?
- నూతన జీపీ నిర్మాణానికి రూ.13 లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణానికి మార్కవుట్ ఇచ్చాం. పనులు ప్రారంభిస్తాం.
- తాగునీరు క్లోరినేషన్ చేస్తున్నారా?
- తాగునీరు క్లోరినేషన్ చేస్తున్నాం. లింగంపేట, అయిలాపూర్ గ్రామాల్లో చేదబావుల్లో బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నాం.
- ప్రజల ఆరోగ్య రక్షణ ఏం జాగ్రత్తలు తీసుకుంటున్నారు?
- ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వీధుల్లోని మురికి కాల్వల పూడిక తీతను పనులు వారం రోజుల్లో చేపడతాము. రోడ్లపై, ఇళ్ల పరిసరాల్లో, కులాయిల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము.
- తాగునీటి ట్యాంకులు ఎన్ని అవసరం ఉన్నాయి?
- ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా 2 ట్యాంకులు అవసరం ఉన్నవి. మిషన్ భగీరథ కింద రూ.36 లక్షల 2 ట్యాంకులకు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించాం.